మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY


సంపుటి 11 | సంచిక 27 | కర్నూలు | బుధవారం మార్చి 04 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ.. డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# స్త్రీశక్తి పథకంతో తగ్గిన రోడ్డు ప్రమాదాలు

## సిఎం చంద్రబాబుతో ప్రకాశం ఎస్పీ
## రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేయాలని
## అధికారులరు సిఎం సూచన



అమరావతి,మార్చి 3(శ్రీచక్ర) రోడ్డు ప్రమాదాలపై రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేయాలంటూ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. స్త్రీశక్తి పథకంతో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సిఎం చంద్రబాబుతో అన్నారు. దీంతో ఈ రకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాలపై అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా ప్రవేశపెట్టి.. అమలు చేస్తోంది. అందులో ఒక్కటి స్త్రీ శక్తి పథకం. ఈ పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం కల్పించారు. ఈ పథకంతో రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతున్నాయి. ఈ మేరకు ప్రకాశం జిల్లా పోలీసుల అధ్యయనంలో వెలుగులోకి వచ్చింది. మంగళవారం రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షను వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య జిల్లాలో గణనీయంగా తగ్గిందంటూ సీఎం చంద్రబాబు దృష్టికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తీసుకెళ్లారు. స్త్రీ శక్తి పథకం అమలుకు ఆరు నెలల ముందు, తర్వాత పోల్చుకుంటే..19 శాతం మేర మరణాలు తగ్గినట్టు ఈ జిల్లా పోలీసులు ఇచ్చిన నివేదికలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహా అధ్యయన ం చేయించాలంటూ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. గతంతో పోల్చుకుంటే ప్రకాశం జిల్లాలో10 శాతం మేర మరణాలు తగ్గినట్టు నివేదికలో వెల్లడించారు.



# అటవీశాఖ హనుమాన్ ప్రాజెక్ట్

## జల్‌జీవన్ తదితర పనులపై చర్చ
## సిఎం చంద్రబాబుతో పవన్ కళయాణ్ భేటీ



అమరావతి,మార్చి 3(శ్రీచక్ర) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం భేటీ అయ్యారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై ఇరువురు చర్చించారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధులు, నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స్' పనుల గురించి సీఎంకు డిప్యూటీ సీఎం వివరించారు. అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్లు నిర్మించడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని ఇరువురు చర్చించారు. నీటిపారుదల శాఖ పరిధిలోని డ్రైనేజీల్లో పూడిక తీత అంశాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. వేసవిలోనే పూడిక తీత పనులు చేపట్టి.. రైతులు పంటలు వేసేలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. అటవీ శాఖ చేపట్టిన 'హనుమాన్ ప్రాజెక్ట్' వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు.



# అవయవదానంలో రాష్ట్రానికి ఆరోస్థానం

## కేంద్ర గణాంకాలు వెల్లడి: మంత్రి సత్యకుమార్



అమరావతి,మార్చి 3(శ్రీచక్ర) అవయవదానంలో రాష్ట్రానికి ఆరో స్థానం లభించిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా అవయవదానాల్లో ఏపీ ఆరో స్థానంలో నిలిచిందన్నారు. మంగళవారం జీవన్‌దాన్ కార్యకలాపాలపై మంత్రి సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు నెలల్లో రాష్ట్రంలో 64 మందికి కొత్త జీవితం లభించిందని అన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది అవయవదానంపై స్పందన గణనీయంగా పెరిగిందన్నారు. యువత, మధ్య వయస్సు వారిలో అవయవదానం పట్ల అవగాహన పెరుగుతున్నట్లు స్పష్టమవుతోందన్నారు. అవయవాల కోసం వేచి ఉన్న 5000 మందిలో 50 ఏళ్ల లోపు వారే అత్యధికంగా ఉన్నారని మంత్రి వెల్లడించారు. గత ఏడాది 301 అవయవమార్పుడులు జరిగాయన్నారు.

# ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

## హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటి సిఎం
## అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు
## ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్



అమరావతి,మార్చి 3(శ్రీచక్ర) :రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరి ంచామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎపి ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టు ప్రారంభోత్సవాను మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని చెప్పారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ – వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన్' ఫౌండేషన్ ప్రాజెక్టను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ - వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల (మిగతా 8 లో)

# ఇంద్రకీలాద్రిపై 6 నుంచి కుంభాభిషేకం

## సిఎం చంద్రబాబుకు ఆహ్వానం



విజయవాడ,మార్చి 3(ఆర్‌ఎన్‌ఎ): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ఈ నెల 6 నుంచి 8 వరకు కుంభాభిషేక మహోత్సవం జరగనుంది. ఈ మహోత్సవానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఆలయ అధికారులు ఆహ్వానం అందజేశారు. మంగళవారం దుర్గా దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆలయ ఈవో శీనా నాయక్.. సీఎం క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందజేశారు. అర్చకులు స్వామివార్ల చిత్రపటం, ప్రసాదం అందజేసి.. సీఎంకు ఆశీర్వచనాలు అందించారు. అలాగే విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరిగే కుంభాభిషేక మహోత్సవానికి మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వానం అందించారు అధికారులు. కుంభాభిషేకానికి రావాల్సిందిగా లోకేశ్‌కు దేవస్థానం అర్చకులు, పాలకవర్గం ఆహ్వానపత్రిక అందజేశారు.

# తొలి దళిత స్పీకర్ బాలయోగి వర్ధంతి సందర్భంగా నారా లోకేశ్ నివాళులు

లోక్‌సభ తొలి దళిత స్పీకర్, టీడీపీ సీనియర్ నాయకుడు జీఎంసీ బాలయోగి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నివాళులర్పించారు. సామాన్య కుటుంబంలో జన్మించి లోక్‌సభ సభాపతిగా ఎదిగి.. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు.'లోక్‌సభ తొలి దళిత స్పీకర్, టీడీపీ సీనియర్ నేత స్వర్గీయ జీఎంసీ బాలయోగి గారి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఆయన.. దళితులు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేశారు. సామాన్య కుటుంబంలో జన్మించి లోక్‌సభ స్పీకర్‌గా ఎదిగారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. దేశానికి, రాష్ట్రానికి వారు అందించిన సేవలు చిరస్మరణీయం. కోనసీమ ముద్దుబిడ్డ బాలయోగి గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషిచేద్దాం' అని తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు లోకేశ్. 1951లో జన్మించిన బాలయోగి.. 1991లో తెలుగుదేశం పార్టీ తరఫున 10వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ రాజకీయంగా తన ఉనికిని కొనసాగించారు. ఆ



తర్వాత ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఉప ఎన్నికలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాష్ట్ర ఉన్నత విద్యా మంత్రిగా సేవలందించారు. 1998లో మరోసారి ఆయన పార్లమెంటుకు ఎన్నికయ్యారు. దాంతో లోక్‌సభ స్పీకర్‌గా నియమితులై.. తొలి దళిత వ్యక్తిగా గుర్తింపు పొందారు.

# ఇరాన్‌లో ఉద్రిక్తతలు..

## ప్రధాని మౌనాన్ని వీడాలి: రాహుల్ గాంధీ

ఇరాన్ అధినేత అయతుల్లా ఖమేనీ మరణంపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనాన్ని వీడాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇలాంటి పరిణామాలను ఖండిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్షంగా జరుగుతున్న దాడులు, గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులను ఖండించాలని స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల్లో



మౌనం దాలిస్తే ప్రపంచంలో భారత్ స్థాయి దిగజారే అవకాశం ఉందని అన్నారు ఘర్షణలు మరింత విస్తృతమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఇది మధ్య ప్రాచ్యాన్ని మరింత అస్థిరతలోకి నెడుతుందని చెప్పారు. భారతీయులతో సహా అక్కడ కోట్లాది మంది అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. భద్రతాపరమైన భయాలు ఉన్నప్పటికీ పరిస్థితిని మరింత దిగజారుస్తుందని రాహుల్ గాంధీ హెచ్చరించారు.

# సంపాదకీయం

## మసకబారుతున్న ఎర్రజెండా

పశ్చిమ బెంగాల్ రాజకీయ చరిత్రలో 34 ఏళ్ల పాటు తిరుగులేని శక్తిగా వెలిగిన వామపక్ష కూటమి , ఒక్కసారి అధికారం కోల్పోయాక తిరిగి కోలుకోలేనంతగా బలహీనపడటం భారత రాజకీయాల్లో ఒక హెచ్చరిక.కమ్యూనిస్టుల తొలినాళ్ల విజయానికి భూసంస్కరణలు వెన్నెముకగా నిలిచాయి. పేద రైతులకు భూమిని పంచడం ద్వారా వారు పటిష్టమైన ఓటు బ్యాంకును సృష్టించుకున్నారు. అయితే, కాలక్రమేణా ఆ భూమి చిన్న చిన్న ముక్కలై, వ్యవసాయం లాభసాటిగా లేక యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం ప్రారంభమైంది. వ్యవసాయంపై ఆధారపడిన పాత తరం తర్వాత వచ్చిన కొత్త తరం ఆకాంక్షలను గుర్తించడంలో సిపిఎం విఫలమైంది.దాదాపు మూడు దశాబ్దాల పాలన తర్వాత, రాష్ట్రంలో పారిశ్రామికీకరణ అవసరమని గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య వేగంగా అడుగులు వేశారు. అయితే, టాటా నానో ప్లాంట్ కోసం సింగూర్‌లోనూ, కెమికల్ హబ్ కోసం నందిగ్రామ్‌లోనూ బలవంతంగా భూసేకరణ చేపట్టడం పార్టీకి శాపమైంది. వ్యవసాయం మన పునాది.. పరిశ్రమ మన భవిష్యత్తు అనే నినాదం క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరలేదు. ఫలితంగా, తమను నమ్ముకున్న రైతాంగం తమకు వ్యతిరేకంగా మారుతుంటే కమ్యూనిస్టులు గ్రహించలేకపోయారు.సుదీర్ఘ పాలన వల్ల పార్టీ క్యాడర్‌లో విపరీతమైన అహంకారం పెరిగింది. గ్రామాలు, పట్టణాల్లో చిన్న చిన్న సమస్యల నుండి పోలీసు స్టేషన్ల వరకు అంతా పార్టీ కనుసన్నల్లోనే నడిచేది. ఈ పార్టీతంత్రం సామాన్య ప్రజలకు భారంగా మారింది. చివరకు మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ మా–మతి–మానుష్ అంటే తల్లి–నేల–ప్రజలు నినాదంతో ప్రజల్లోకి వెళ్లినప్పుడు, కమ్యూనిస్టుల ఉక్కుకోటలు పేకమేడల్లా కూలిపోయాయి.2011లో అధికారం కోల్పోయిన తర్వాత, కమ్యూనిస్టుల ఓటు బ్యాంకును మమతా బెనర్జీ తన సంక్షేమ పథకాలతో పూర్తిగా తనవైపు తిప్పుకున్నారు. ఉచిత బియ్యం, సైకిళ్లు , కన్యాశ్రీ వంటి పథకాలు గ్రామీణ ఓటర్లను టిఎంసికి శాశ్వత మద్దతుదారులుగా మార్చాయి. కమ్యూనిస్టులు సిద్ధాంతాలకే పరిమితం కాగా, మమత ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి పెట్టారు.కమ్యూనిస్టులు బలహీనపడటంతో ఏర్పడిన రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయడానికి బీజేపీకి అవకాశం దక్కింది. ముందు మమతను దించాలి, ఆ తర్వాత మనల్ని మనం చూసుకోవచ్చు అనే భావనతో కమ్యూనిస్టుల ఓటు బ్యాంకులో గణనీయమైన భాగం బీజేపీ వైపు మళ్లింది. 2019 ఎంపీ ఎన్నికలు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలు ఒక్క సీటు కూడా గెలవలేక సున్నాకే పరిమితం కావడం వారి దయనీయ స్థితికి అద్దం పడుతోంది.సిద్ధాంతపరమైన మొండితనం, మారుతున్న కాలానికి అనుగుణంగా మారకపోవడం, ప్రజల మనోభావాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం బెంగాల్ కమ్యూనిస్టులను పతనం అంచుకు నెట్టాయి. ప్రస్తుతం బెంగాల్ రాజకీయాల్లో వారు మనుగడ కోసం పోరాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. శ్రామిక వర్గ జయకేతనం 'ఎర్రజెండా'భారత్‌లో శతవసంతాలుదాటి నూరేళ్ళ పండుగ జరుపుకుంటోంది. 1925డిసెంబర్ 25నపుట్టిన భారత కమ్యూనిస్ట్ పార్టీ ఈ ఏడాదితో వందేండ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకుంది. మార్క్సిస్టు మూల సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకున్న వర్గ పోరాటంతో ప్యారిస్ కమ్యూన్ ఏర్పడినప్పటికీ అది వేళ్ళమీద లెక్కబెట్టుకునే రోజులే మనుగడలో ఉంది. ప్యారిస్ కమ్యూన్ గుణపాఠం తీసుకొని వ్లాదిమిర్ ఇల్విచ్ లెనిన్ రష్యాలో శ్రామిక వర్గ రాజ్యాంగ యంత్రం అనే మార్క్సిస్టు సిద్ధాంతం వెలుగులో 1919 అక్టోబర్ విప్లవం విజయవంతం చేశాడు.సువిశాల భూభాగం,ప్రజాబాహుళ్యంగల రష్యాలో ఎర్రజెండా ఆవిర్భావంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రామిక వర్గంపై ఆ ప్రభావం పడింది. మార్క్సిస్టు సిద్ధాంత కర్తలు ఏర్పాటు చేసుకున్న 'కమ్యూనిస్టు ఇంటర్నేషనల్'కూడా ప్రపంచం అంతటా ఎర్రజెండా విస్తరణకు బాటలు వేసింది. రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావంతోనే ఇండియాలో కూడా 1925లోనే రాడికల్ హ్యూమనిస్టు యంయన్.రాయ్, దత్,యస్ఏ డాంగే, తదితర కార్మిక నేతల నేతృత్వంలో "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా" సీపీఐకి అంకురార్పణ జరిగింది. ఆనాటి బ్రిటిష్ వలసవాదులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో అప్పట్లో రహస్యంగా పనిచేయవలసి వచ్చింది. భారత స్వాతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేయడంతో పాటు బొంబాయి డాక్ కార్మికుల సమ్మె లాంటి చారిత్రక తిరుగుబాటుకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించింది. భారత దేశం కంటే ఆలస్యంగా ఎర్రజెండా ఆవిర్భావం జరిగిన పొరుగు దేశం చైనాలో మావో నేతృత్వంలో 1949లోనే విప్లవం విజయవంతమైంది . అక్కడ కమ్యూనిస్టులు అధికారంలోకి రాగలిగినప్పటికీ ఇండియాలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణ దశలోనే ఉంది.విభిన్న భౌగోళిక వాతావరణం, విభిన్న జీవన విధానాలు, సంస్కృతి,వర్గ పొందికల్లో వ్యత్యాసాల మూలంగా దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ అధికారం లోకి రాలేకపోయింది


# విజయవాడలో అంగన్వాడి వర్కర్లను అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో



కౌతాళం, మార్చి,3 (శ్రీ చక్ర):-రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,వేతనాలను పెంచాలని అంగన్వాడి ఉద్యోగులు చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తే కూటమి ప్రభుత్వము అక్రమంగా అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. మల్లయ్య ,అంగన్వాడి నాయకురాలు విజయలక్ష్మి రైతు సంఘం నాయకులు ఈరన్న ప్రభుత్వం చేస్తున్న పిరికిపంద చర్యలను వారు తీవ్రంగా ఖండించారు.సిఐటియు ఆఫీసు నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారంగా ఏర్పడి రాస్తారోకో నిర్వహించారు.ఈ రాస్తారోకో కు అంగన్వాడి నాయకురాలు విజయలక్ష్మి అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.మల్లయ్య మాట్లాడుతూ 2024 సంవత్సరంలో అంగన్వాడీలు 42 రోజులు సమ్మె చేస్తే, ఆ సందర్భంలో అధికారంలో లేని కూటమి నాయకులు టెంట్లు దగ్గరికి చేరి మీ సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం ,మీకు వేతనాలు పెంచుతామని స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి, రెండు సంవత్సరంలైతే,ఆ హామీలను అమలు చేయండి అని విజయవాడలో అలంకార సెంటర్లో అంగన్వాడీలు శాంతియుతంగా ధర్నా చేస్తుంటే చర్చల పేరుతో ముఖ్యమైన నాయకులను పిలిపించుకొని, టెంట్లను కూల్చివేసి,టెంట్ లో ఉన్న అంగన్వాడి టీచర్లను నిర్ధాక్షణంగా మంచి నిద్రలో ఉన్న తెల్లవారుజామున నాలుగు గంటల టైంలో అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన పిరికిపంద చర్య అని ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వీరి వేతనాలు పెంచాలని వారు అన్నారు. అంగన్వాడి ఉద్యోగులు పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ,మీరు మాత్రం పౌష్టికాహారం లోపాలకి గురి అవుతున్న ప్రభుత్వం మాత్రం వీరినిపట్టించుకోవడంలేదనివారువిమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని,గ్రాచుటీ అమలు చేయాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అంగన్వాడీలు ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు దీప్తి, రోజు మేరీ ,కాసిం బి ,విజయలక్ష్మి, చాముండి, విజయలక్ష్మి, గంగమ్మ , ఈర మ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలి






కోట : మార్చి 3 (శ్రీ చక్ర):అంగన్వాడి ఉద్యోగస్తుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేదంటే అంగన్వాడి ఉద్యోగస్తులందరం కలిసి ఏకతాటిగా ధర్నాలను ఉదృతం చేస్తామని అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు పద్మలీలమ్మ తెలిపారు.ప్రజాప్రతినిధులు వారి వేతనాలను 30 శాతం పెంచుకున్నారు.కనీస వేతనాలు కూడా అందుకోని అంగన్వాడీలకు జీతాలు పెంచలేరా? పెంచితే మీకు వచ్చే ఇబ్బంది,నష్టమేంటి?' అని ప్రశ్నించారు.వేతనాలు పెంచాలని, మిగిలిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని,సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తదితర సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు పోరుబాట పట్టారు.చలో విజయవాడ కార్యక్రమంలో అంగన్వాడీ లను నానారకాల ఇబ్బందులకు గురి చేయడం కూటమి ప్రభుత్వానికి, పోలీసులకు సబబు కాదని అంగన్వాడీలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం కోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కోట,వాకాడు,చిట్టమూరు మండలాల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కు భారీ సంఖ్యలో అంగన్వాడీలు తరలివచ్చారు.ధర్నాను ప్రారంభించిన అనంతరం కోట పట్టణంలో ఉండే డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంగన్వాడీ అధ్యక్షురాలు పద్మ లీలమ్మ మాట్లాడుతూ పేద గర్భిణులు,బాలింతలు,చిన్న పిల్లలకు సేవలందిస్తున్న అంగన్వాడీలు,హెల్పర్లు,మినీ వర్కర్లకు న్యాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు.పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా 2019 నుంచి వీరికి వేతనాలు పెరగలేదన్నారు. అంగన్వాడీల వేతనాలు పెంచడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని గత ప్రభుత్వం పేర్కొందన్నారు.తాము అధికారంలోకి రాగానే వేతనాలు పెంచుతామని అప్పటి ప్రతిపక్షంలోని టీడీపీ నేతలు కూడా హామీ ఇచ్చారని గుర్తుచేశారు.అయితే అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా వేతనాలు పెంచలేదని విమర్శించారు.వచ్చే బడ్జెట్‌లోనైనా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.వేతనాల పెంపుతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2024 మార్చిలో గ్రాట్యూటీ అమలు చేస్తామని జీవో 8 ఇచ్చినా నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేసేందుకు గైడ్‌లైన్స్ రూపొందించలేదన్నారు.జీతాలు పెంచే వరకు ధర్నాలు,నిరసన కార్యక్రమాలు ఆపేదేలేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు పద్మలీలమ్మ, సరోజినీ,విజయమ్మ, వెంకటరమణమ్మ,కోట,వాకాడు, చిట్టమూరు మండలాల అంగనవాడీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# బూదురు సునీల్ కుటుంబానికి అండగా వైసీపీ నేత పేర్నాటి. శ్యామ్ ప్రసాద్ రెడ్డి

కోట :మార్చి 3 (శ్రీ చక్ర):గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం కలవకొండ గ్రామానికి చెందిన బూదురు సునీల్ కుమార్ అనే వ్యక్తి కొన్ని అనివార్య కారణాల వల్లన ఆత్మహత్యకు పాల్పడి చనిపోవటం జరిగింది.సునీల్ కుమార్ ఒక ప్రవేట్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ ఉండేవాడు.ఇతనికి ఇద్దరు చిన్న పిల్లలు మరియు భార్య ఉన్నారు. బూదురు సునీల్ కుటుంబంకు పెద్ద ఆస్థిపాస్తులు లేకపోయినా చదువు అనే ఆయుధంతో బాగా చదువుకొని నలుగురికి మంచి చేస్తూ ప్రజలలో గొప్ప మానవతా విలువలతో కలవకొండ గ్రామ ప్రజల గుండెల్లో ఓ మంచి వ్యక్తిగా నిలిచిపోయాడు.బూదురు సునీల్ చనిపోయిన తరవాత ఆ కుటుంబం అయోమయంలో పడింది.కలవకొండ గ్రామ ప్రజలు అందరు సమావేశమై సునీల్ కుమార్ పిల్లలకు నిశహాయులుగా మారకూడదు అని భవించి వందలాది మంది జనాభా మంగళవారం వైసీపీ నాయకులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిఇంటికి చేరుకొని,ఈ సమాచారని క్లుప్తంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి గ్రామస్తులు విన్నవించగా వెంటనే స్పందించిన శ్యామ్ ప్రసాద్ రెడ్డి తన వంతుగా చిన్నారుల చదువు నేపథ్యంలో 5 లక్షలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించి మానవత్వం చాటుకున్నారు.ఆ పిల్లలకు అండగా ఉంటానని శ్యామ్ ప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.అంతే కాకుండా సునీల్ కుమార్ ఆత్మహత్యకు కారణం అయినా విద్యాసంస్థ యాజమాన్యంతో చర్చలు జరిపి సునీల్ కుమార్ కుటుంబానికి తాగు పారితోషం వచ్చేలా చర్యలు తీసుకున్నారు.ఈసందర్భంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మీకు అందరికి నేను అండగా ఉంటాను ఎవరు అధైర్యపడద్దు అని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ బూదురు.అనీల్, కుటుంబసభ్యులు ఉన్నారు





# కర్నూలు శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవ శోభాయాత్ర



కర్నూలు, మార్చి 3 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న 89వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా, శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవ శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు యాగ కమిటీ సభ్యులు వాసు దేవయ్య, సాయిరాంలు తెలిపారు.వినాయక ఘాటు నుండి యాగశాల వరకు బుధవారం సాయంత్రం 5 గంటలకు ఈ మహోత్సవ శోభాయాత్ర ప్రారంభమవుతుందని, ఈ సందర్భంగా కర్నూలు నగరంలోని ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. నగరంలోని అన్ని ధార్మిక సంఘాలు, కుల సంఘాలు, హిందూ సంఘాలు సమష్టిగా పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయగలరని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. ఈ శోభాయాత్రలో భజనలు, నామసంకీర్తనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తి కార్యక్రమాలతో ఈ యాత్ర సాగుతుందని తలిపారు. ఈ ధర్మ పరిరక్షణకై సాగుతున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై శ్రీ సీతారాముల పట్టాభిషేక శోభాయాత్రలో భక్తులు వేలాదిగా పాల్గొని శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో ధార్మిక సంస్థల ప్రతినిధులు శివకోటి చంద్రశేఖర్, శ్రీధర్, రామిరెడ్డి, సుబ్రమణ్యం, రాఘవేంద్ర ప్రసాద్, శ్రీనివాసులు, నారాయణ, జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగోజీరావు, డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, శివ సాయినాథ్,మురళితో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సత్యవేడు నియోజకవర్గం లో పలు రహదారుల అభివృద్ధికి 6 కోట్లు 90 లక్షలు నిధులు మంజూరు



వరదయ్యపాలెం,మార్చి 03(శ్రీచక్ర):సత్యవేడు నియోజకవర్గం నందు రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం 6కోట్ల 90 లక్షలు నిధులు మంజూరు చేసినట్టు స్థానిక ఎమ్మెల్యే కోనేటి అదిమూలం తెలిపారు(1)వరదయ్యపాలెం - చిన్న పాండూరు రహదారి రైడింగ్ సర్ఫేస్ -100 లక్షలు (ఒక కోటి)(2) నాగాలాపురం-చిన్న పాండూరు -రహదారి మెరుగుదల కు 300 లక్షలు (మూడు కోట్లు), (3)కేపీ రోడ్డు -రాగి గుంట - రాయప్పేడు - 40 లక్షలు,(4)తడ - శ్రీకాళహస్తి రోడ్డు... రోడ్డు అభివృద్ధికి 250 లక్షలు (రెండున్నర కోటి) నిధులు మంజూరు చేయటం పట్ల పలువురు హర్షం ప్రకటించారు. ప్రజా సమస్యలు పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)నుండి జూలై 16 న, మార్చి2న తన వినతిపత్రాలపై ప్రభుత్వం స్పందించడం పట్ల డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజుకు హర్షం తెలిపారు. ప్రజా ప్రయోజనార్థం రోడ్డు సమస్యను గమనించిన ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టనుంది.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్, ఆర్ అండ్ బి మంత్రి బి సి జనార్ధన రెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కి,సంబంధిత అధికారులకు డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు, కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగా తక్షణ స్పందన రావడం అభినందనీయం. అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వరదయ్యపాలెం ప్రాంతానికి మహర్దశను తెచ్చిపెట్టనుంది. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కొఱకు పిజిఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థికసాయం...,

### తక్షణమే స్పందించిన వైసీపీ సీనియర్ యువ నాయకులు నేదురుమల్లి.హరి చంద్రా రెడ్డి...,

కోట : మార్చి 3 (శ్రీ చక్ర): నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన వినుకొండ.అన్నపూర్ణమ్మ మరణించారు.ఈ మేరకు సమాచారం తెలుసుకున్న స్థానిక వైసీపీ సీనియర్ యువ నాయకులు నేదురుమల్లి. హరిశ్చంద్ర రెడ్డి స్పందించి ఆయన సొంత నిధులతో 5 వేల రూపాయలును అంత్యక్రియలు గాను ఆయా కుటుంబానికి అందజేసి వారికి మనోధైర్యాన్ని నింపి అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణ రావు,హరి, చిన్న, నెల్లూరు జిల్లా విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల.రమేష్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరం

### సామాగ్రి అందిస్తే డ్రైనేజీల్లో పైప్‌లైన్ల తొలగింపు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, మార్చి 3 (శ్రీచక్ర): నగరంలో డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్, అమినిటీస్ కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, డ్రైనేజీ కాలువల్లో కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి అమినిటీస్ కార్యదర్శి క్షేత్రస్థాయిలో వెళ్లి అతిసారం ప్రబలకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో నగరపాలక సంస్థకు చెందిన పైప్‌లైన్ల మార్పుకు అవసరమైన ప్రతిపాదనలను వీలైనంత త్వరగా రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రధాన పైప్‌లైన్‌ల నుండి గృహాలకు ప్రజలు ఏర్పాటు చేసుకున్న కనెక్షన్ పైప్‌లు డ్రైనేజీ కాలువల్లో ఉన్నట్లయితే, వాటి మార్పు అవసరాన్ని సంబంధిత యజమానులకు తెలియజేయాలని సూచించారు. వారి అంగీకారంతో యజమానులు మార్పుకు అవసరమైన సామాగ్రి అందిస్తే, మున్సిపల్ సిబ్బంది వెంటనే మార్పు పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లు ఉండకుండా చూడడం అత్యంత అవసరమని తెలిపారు. కలుషిత నీటి వల్ల అతిసారం వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం లేకుండా ఈ పనులు పూర్తికావని, ప్రతి ఇంటి యజమాని బాధ్యతగా స్పందించి, స్థానిక సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శిని సంప్రదించాలని, డ్రైనేజీ కాలువల్లో తాగునీటి కనెక్షన్ పైప్‌లైన్ల మార్పునకు అవసరమైన సామాగ్రి అందించాలని కమిషనర్ కోరారు. కాన్ఫరెన్స్‌లో ఎస్‌ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల



డోన్, మార్చి 3 (శ్రీచక్ర): ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డోన్ మండలంలోని కొత్తబుర్జు గ్రామంలో జరగనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా ఏర్పాట్లపై మంగళవారం డోన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజల సౌకర్యాలు, రవాణా, భద్రత, వేదిక నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండల మరియు పట్టణ స్థాయి నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకుని ప్రతి అంశాన్ని క్రమబద్ధంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఈ నెల 31 వరకు ప్రతి రోజూ పన్ను వసూళ్లు

### నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు

కర్నూలు, మార్చి 3 (శ్రీచక్ర): నగర ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రగతి సాధ్యమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. మంగళవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెలవు దినమైన ఆదివారం, పండుగల దినాల్లో సైతం నగర ప్రజలు తమ ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుముల చెల్లించవచ్చని తెలిపారు. వచ్చే నెలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మార్చి 31 వరకు నగరపాలక కార్యాలయంతో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను సెలవు రోజుల్లో సైతం పన్నులు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మి నగర్, జెఎన్‌ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని, యూపీఐ ప్లాట్‌ఫాంల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని సూచించారు. ఆన్‌లైన్ సేవా కేంద్రాల ద్వారా సౌకర్యవంతంగా పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ఈ నెల 9న ముఖ్యమంత్రి పర్యటన

### కొత్తబుర్జులో సభ స్థలం, హెలిప్యాడ్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే కోట్ల పరిశీలన





డోన్, మార్చి 3 (శ్రీచక్ర): ఈ నెల 9వ తేదీన డోన్ మండలంలోని కొత్తబుర్జు గ్రామంలో జరగనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లను వేగవంతం చేశారు. మంగళవారం కొత్తబుర్జు గ్రామంలో సభ స్థలం మరియు హెలిప్యాడ్ ఏర్పాట్లను డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబతుల కార్తీక్ , ఆర్డీఓ శ్రీ నరసింహులు , డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ ట బి శాఖ అధికారులు పాల్గొన్నారు. వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ స్థల ఎంపిక, రూట్ మ్యాప్, పార్కింగ్ సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి తగిన సూచనలు అందించారు.కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి ప్రతి అంశంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ రైతులకు ఎంతో ప్రయోజనకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## పోలీసుల సంక్షేమమే ముఖ్యం

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, మార్చి 3 (శ్రీచక్ర): మార్చి 8న జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. పోలీసుల సంక్షేమమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కర్నూలు ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ముఖ్యంగా మహిళా పోలీసు సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.మహిళా సాధికారతలో ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని, మహిళలు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉ



ండాలన్నారు. జిల్లా పోలీసు శాఖ పోలీసుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందన్నారు. 185 మంది కి రక్తపోటు, షుగర్, ఈసిజి, టుడిఈకో, పిఎఫ్ టి , బి ఎమ్ డి వంటి పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వైద్యుల బృందాన్ని కర్నూలు ఎస్పీ అభినందించి, శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు మంజునాథ్, రఘునందిని, సువర్ణ, సింధూర, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, మహిళా పీఎస్ సీఐ రామయ్యనాయుడు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, మహిళా పోలీసులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### బాల్య వివాహ విముక్తి భారత్ ప్రచార రథాని జెండా ఊపి ప్రారంభించిన న్యాయమూర్తి







కర్నూల్ లీగలు, మార్చి 3(శ్రీ చక్ర ):బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు. అనంతరం 100 రోజుల బాల్య వివాహ రహిత భారత్ కార్యక్రమములో భాగనీగా బచ్పన్ బచావో ఆందోళన్ ఎన్జీవో వారి సహకారంతో ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తి భారత్ ప్రచార రథాన్ని న్యాయమూర్తి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ ఈ ప్రచార రథం జిల్లాలోని బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తుందని అన్నారు. ఈ రథం గూడూరు మండలంలో పర్యటిస్తుందని తెలిపారు. ప్యారా లీగల్ వాలంటీర్లు మరియు ఎన్జీవోలు బాల్య వివాహాలు ఎక్కువ జరిగే గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కలిగించి బాల్య వివాహల వలన కలిగే నష్టాలను వారికి వివరించి చైతన్య పరచాలని సూచించారు. బాల్యవివాహాలను అరికట్టి భారతదేశ అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రజలకు ఎవరికైనా తమ ప్రాంతంలో బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే వెంటనే ఆ సమాచారాన్ని చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కానీ లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్15100 గాని కాల్ చేస్తే వారు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి బాల్య వివాహాన్ని నిలుపుదల చేస్తారని తెలిపారు. బాల్య వివాహ నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ రాయపాటి శ్రీనివాసులు, బచ్పన్ బచావో ఆందోళన్ ఎన్జీవో మౌనిక, న్యాయవాది బాలాజీ, ప్యానల్ న్యాయవాదులు మరియు ప్యారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ఆర్టీసీ బస్సును ప్రవేశపెట్టిన పియం, రాష్ట్ర సీఎం,డిప్యూటీ సీఎం, మంత్రులకు పాలాభిషేకం,

ఎమ్మిగనూరు, మార్చి,3 (శ్రీ చక్ర ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మిగనూరు కూటమి పార్టీ నాయకులు,దివ్యాంగులు కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ పథకం ద్వారా దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేసిన ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రాష్ట్రంలోని వేలాది మంది దివ్యాంగులకు ఆర్థిక భారం తగ్గి, విద్య, ఉపాధి, వైద్య సేవలకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతోంది. ప్రతి నెల ప్రయాణ ఖర్చులపై గణనీయమైన ఆదా కలిగి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ యెమ్మిగనూరు పట్టణ కమిటీ సభ్యులు, రాష్ట్ర వికలాంగుల ఫోరం అధ్యక్షులు, జనసేన, బీజేపీ నాయకులు, కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్, రాష్ట్ర ఆఇఈ అధ్యక్షులు, దివ్యాంగులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## నేడే పెద్దకడుబూరు ఎస్ఐగా ఈ.మారుతి బాధ్యతలు స్వీకరణ



పెద్దకడుబూరు,మార్చి, 3 (శ్రీ చక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఆదేశాల మేరకు పెద్దకడుబూరు మండల పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ పి.నిరంజన్ రెడ్డిని కర్నూల్ డిఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. కర్నూల్ డిఎస్పి కార్యాలయంలో పనిచేస్తున్న ఈ.మారుతిని పెద్దకడబూరు ఎస్సైగా బదిలీ చేయడంతో నేడే పెద్దకడబూరు ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.

## అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడీ టీచర్లను, ఆయాలను వెంటనే విడుదల చేయాలని ధర్నా




కర్నూలు, మార్చి 3 (శ్రీచక్ర): అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడీ టీచర్లను ఆయాలను వెంటనే విడుదల చేయాలని అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని మంగళవారం కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్ఎస్సి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర కార్యదర్శి బి వెంకటేష్ సిఐటియు నగర కార్యదర్శి నరసింహులు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ము నెప్ప అంగన్వాడి జిల్లా కార్యదర్శి చౌడేశ్వరి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు శ్రామిక మహిళాపురం రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాంతియుతంగా నిర్వహిస్తున్నటువంటి అంగన్వాడీ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు తెల్లవారుజామున విజయవాడలో టెంట్ లో ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్లను అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని వారు ఆవేదన చెందారు. అరెస్టులు ద్వారా ఉద్యమాలను ఆపలేరని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే అరెస్టు చేసిన అంగనవాడి కార్మికులను విడుదల చేయాలని,అలాగే అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇప్పించేందుకు వేశావు సెలవులు ఇచ్చేందుకు కృషి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి హితోపలికారు లేనిపక్షంలో గత ప్రభుత్వంలో 42 రోజులు సమ్మె చేసినటువంటి అంగనవాడి కార్మికుల పోరాటపటమని ఈ ప్రభుత్వం పై కూడా పడకుండా చూసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగనవాడిల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్ఎస్సి కార్మిక సంఘాలు అంగన్వాడీలకి అండగా నిలుస్తాయని వారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు టి.రామాంజనేయులు, ఈశ్వర్,నల్లన్న,రవి సిఐటియు నాయకులు పిఎస్. రాధాకృష్ణ,గోపాల్, విజయ్, అబ్దుల్ దేశాయ్ యేసు ఎండి అంజిబాబు అంగన్వాడీ టీచర్లు మంజుల రాధిక భాగ్యమ్మ రేణుక వేణుగోపాలమ్మ తదితర నాయకత్వం వహించారు.

శ్రీచక్ర

బుధవారం మార్చి 04 2026

## ఎమ్మెల్యే కుమారుడు జడ్పిటిసి సుమన్ కుమార్ టిడిపిమద్దతుదారు శ్రీరాములు మృతికి నివాళి



వరదయ్యపాలెం మార్చ్ 3(శ్రీ చక్ర) తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కసిం మిట్ట దళిత వాడకు చెందిన తెలుగుదేశం పార్టీ మద్దతు దారు నేడియం శ్రీరాములు (48) మంగళవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మృతి చెందారుఆయన మృతికి సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమలం తనయుడు చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ పూలమాలవేసి నివాళి అర్పించారు, మృతుని తల్లిని మృతుని భార్య, ఆడ పిల్లలను పరామర్శించి ప్రభుత్వపరంగా తప్పక ఆదుకుంటామన్నారు.దహన క్రియలకు సంబంధించి బాధ్యతగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు... ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,ఎమ్మెల్యే తో పాటు కోనేటి సుమన్ కుమార్ అభిమానులు, అనుచరులు పాల్గొన్నారు...


## కడూరు పిఏసిఎస్ ద్వారా 933 మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు



వరదయ్యపాలెం,మార్చి 03(శ్రీచక్ర):కడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) పరిధిలోని కాంబాకం,నెలటూరు, వరదయ్యపాలెం, సిఎల్ఎన్ పల్లి, సంతవెల్లూరు,మత్తేరి మిట్ట, తొట్టంబెడు ప్రాంతాల్లో రైతులకు ఊరట కలిగించే చర్యలు కొనసాగుతున్నాయి.ఎ ఏసిఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం, ఈ రైతు సేవా కేంద్రాల ద్వారా మొత్తం 933 మంది రైతుల నుండి 1,17,682.8 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం కొనుగోళ్లు జరిపినట్లు ఆయన స్పష్టం చేశారు.ప్రత్యేకంగా, ధాన్యం అమ్మిన రైతులకు నగదు చెల్లింపులు వేగంగా జరగడం పట్ల పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా నేరుగా వారి ఖాతాల్లో జమ అవ్వడం వల్ల రైతులకు ఆర్థికంగా ఎంతో ఉపశమనం కలిగిందని వారు తెలిపారు.వ్యవసాయ రంగంలో ఇలాంటి పారదర్శక చర్యలు కొనసాగితే రైతుల నమ్మకం మరింత బలపడుతుంది. రైతు సేవా కేంద్రాల సమర్థవంతమైన నిర్వహణతో రైతులకు న్యాయమైన ధర,సమయానుకూల చెల్లింపులు అందించడం ఎంతో ముఖ్యమైన అంశం.రైతు సంక్షేమం దిశగా కడూరు పిఏసిఎస్ చేపట్టిన ఈ చర్యలు ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపిలో చేరినవైసీపీ కార్యకర్తలు. పార్టీ కండువా వేసి ఆహ్వానించిన మంత్రి సుభాష్.

రామచంద్రపురం, మార్చి 3 (శ్రీచక్ర)రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణమండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్యకర్తలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక రెండో వార్డు స్టీల్ వెల్ పేటకు చెందిన దోమలపాటి విజయలక్ష్మి రాజశేఖర్, దొమ్మలపాటి లాలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి సుభాష్‌తో పాటు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ ప్రజా సంక్షేమ పాలన, మంత్రి సుభాష్ చేపడుతున్న నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవల పట్ల ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల కోసం పారదర్శకంగా పనిచేస్తున్న నాయకత్వాన్ని బలపర్చడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పార్టీ నాయకులతో మమేకమై, సమన్వయం చేసుకొని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమిపార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,ఎ ఎం సి చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, కవల నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, నియోజవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



## ఈనెల 8న ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ చైర్మన్ 'అక్కల' ప్రమాణ స్వీకారం. మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు





రామచంద్రపురం, మార్చి 3 (శ్రీచక్ర)ఈ నెల 8న జరగనున్న ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా అక్కల రిశ్వంతరాయ్, పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామచంద్రపురం నియోజకవర్గం కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, సీనియర్ తెదేపా నేత యనమల రామకృష్ణుడు, పరిటాల శ్రీరామ్ తదితర ప్రముఖులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని మంత్రి వెల్లడించారు.220 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, గత 20 నెలల్లో రూ.220 కోట్లకు పైగా నిధులు రప్పించి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో పాటు వివిధ వనరుల ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం చేశామని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా "డాక్టర్ ఆన్ వీల్" సేవలను విస్తృతం చేస్తున్నామని వెల్లడించారు. ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.5 కోట్లు సమీకరించడంతో పాటు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండెపోటు మరణాలను తగ్గించే లక్ష్యంతో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.నాలుగు కంటైనర్ ఆసుపత్రులు, ఎలక్ట్రిక్ ఆటోల ద్వారా ఇంటింటికీ వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని ఈ నెల 9న ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు కోసం ప్రభుత్వ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. అధిక శాతం స్థానాల్లో ఏకగ్రీవాలు సాధించేలా కృషి చేయాలని, తద్వారా ప్రభుత్వ నిధులు మరింతగా మంజూరు అవుతాయని తెలిపారు.జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు మాట్లాడుతూ మార్చి 8న జరిగే ఏఎంసి చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, నాయకులు, అభిమానులు ఇదే ఆహ్వానంగా భావించి భారీగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ





జీలుగుమిల్లి మార్చి 3 (శ్రీ చక్ర)జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని అర్హులైన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం పంపిణీ చేశారు. వంకవారిగూడెం పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు, భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందన్నారు. రైతు భూమి అతని ఆస్తి మాత్రమే కాకుండా కుటుంబానికి భవిష్యత్తు భరోసా అని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల రైతులకు రుణాలు, పథకాలు, సబ్సిడీలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.భూ రికార్డుల శుద్ధి, పారదర్శకత మరియు రైతుల హక్కుల పరిరక్షణలో ఈ పాస్ పుస్తకాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. రైతుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమను రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, కోల మధు, నాలి శ్రీనివాస్, మద్దాల నారాయణ, దేవుడు శ్రీనివాస్, ఎడ్లపల్లి శేషగిరిరావు, తమ్మన సాంబశివరావు, స్థానిక సర్పంచ్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, రి-సర్వే డిటి పెద్దిరాజు, అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన

### మార్కాపురంశిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ అర్బన్ సి డి పి ఓ బి.పద్మావతి వెల్లడి

మార్కాపురం మార్చి 3( శ్రీ చక్ర)మార్కాపురం ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా 20 రోజులు అవగాహన సదస్సులు శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బోడిచర్ల సచివాలయం వద్ద సైబర్ సెక్యూరిటీ డిజిటల్ సేఫ్టీ వలన కలిగే లాభనష్టాలను బొడిచర్ల గ్రామ మహిళలకు వివరించారు ప్రతి మహిళ సెల్ ఫోన్ల వల్ల కలిగే లాభనష్టాలను తెలుసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా 20 రోజులు అవగాహన సదస్సులు శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బోడిచర్ల సచివాలయం వద్ద సైబర్ సెక్యూరిటీ డిజిటల్ సేఫ్టీ వలన కలిగే లాభనష్టాలను బొడిచర్ల గ్రామ మహిళలకు వివరించారు ప్రతి మహిళ సెల్ ఫోన్ల వల్ల కలిగే లాభనష్టాలను తెలుసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఇన్చార్జి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మార్కాపురం అర్బన్ సిడిపివో బి పద్మావతి మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా మిషన్ శక్తి అనే అవగాహన సదస్సును ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామని ప్రతి మహిళ కు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగిస్తున్నామని జాగ్రత్తలు తెలియజేస్తున్నామఅన్నారు ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ అరుణ కుమారి కార్యకర్త లు గ్రామంలో గల కిషోర్ బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అర్బన్ సిడిపివో బి పద్మావతి మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా మిషన్ శక్తి అనే అవగాహన సదస్సును ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామని ప్రతి మహిళ కు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగిస్తున్నామని జాగ్రత్తలు తెలియజేస్తున్నామఅన్నారు ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ అరుణ కుమారి కార్యకర్త లు గ్రామంలో గల కిషోర్ బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 2027 జనాభా లెక్కల సేకరణ సమగ్రంగా జరపాలని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు

మార్కాపురం మార్చి 3 (శ్రీ చక్ర)మార్కాపురం తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు లోని జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవో, మున్సిపల్, ఏఎస్ వో లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమం లో మొదటిరోజుపాల్గొనితగుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూప్రభుత్వ నిబంధనలుపాటిస్తూత్వరితగతిన ఈ జనాభా లెక్కల సేకరణ పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అధికారులు అందరూ వారికి కేటాయించిన విధులనుసమగ్రంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. సెన్సెస్ విభాగం అడిషనల్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ డిజిటల్ విధానంలో చేపడుతున్నట్లు వివరించారు. మొదటి విడతలో ఇళ్ల గనణ, రెండో విడతలో జనాభా లెక్కల తో పాటు కుల గణనచేపట్టడంజరుగుతుందన్నారు. ప్రజలే తమ వివరాలను స్వయంగా ఇంటి వద్ద నుంచే నమోదు చేసుకునేలా ప్రత్యేక పోర్టల్ తీసుకొచ్చామని తెలిపారు. ఇక్కడ మూడు రోజులు శిక్షణ పొందిన వారు మండల స్థాయిలో సిబ్బందికి దీనిపై అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. మార్కాపురం జిల్లాలో మొత్తం 497 గ్రామాల్లో ఈ జనాభా సేకరణ లెక్కలు చేపట్టి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మే నెల 1నుంచి 30 వ తేది వరకు మొదటి మొదటి విడత చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బీసీహెచ్. ఓబులేసు, మార్కాపురం ఆర్డీవో పి.ప్రభాకర్, కనిగిరి ఆర్డిఓ ఎం. శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ జి ఎం సి బాలయోగి సేవలు చిరస్మరణీయం. కార్మిక శాఖ మంత్రి సుభాష్.




రామచంద్రపురం, మార్చి 3 (శ్రీచక్ర) దివంగత మాజీ లోక్సభ స్పీకర్ స్వర్గీయ జీఎంసీ బాలయోగి దేశానికి చేసిన సేవలు చిరాస్మరణీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో స్వర్గీయ జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన బాలయోగి గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.మాజీ లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ప్రజాస్వామ్య పరిరక్షణలో, పార్లమెంటరీ వ్యవస్థ బలోపేతంలో చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి అత్యున్నత పదవిని అధిరోహించడం యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడిగా ఆయనను అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## కోఆప్షన్ పద్ధతిలో ఎన్నిక



రామచంద్రపురం, మార్చి 3 (శ్రీచక్ర) రామచంద్రపురం ఏ. పి. ఎన్ జి. జి. ఓ. అసోసియేషన్ తాలూకా యూనిట్ భవనం రామచంద్రపురం నందు రామచంద్రపురం తాలూకా యూనిట్ అత్యవసర సమావేశం సమావేశం ఎ. పి. ఎన్. జి. జి. ఓ. రామచంద్రపురం తాలూకా యూనిట్ తాత్కాలిక అధ్యక్షులు వి. గౌరీ శంకరరావు అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమంము లో తాలూకా అధ్యక్షునిగా పెట్టా సత్యనారాయణ పంచాయితీ రాజ్ నుంచి ఆర్గనైగజిగ్ సెక్రటరీగా ఎ. వి. వి. సత్యనారాయణ పశుశంవర్ధక శాఖలో కో అప్షన్ పద్దతి లో ఎన్నుకున్నారు . ఈ కో అప్సన్ కు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉ పాధ్యక్షులు చిక్కాల సూర్యారావు పరిశీలకులుగా వ్యవహరించారు .ఈ కార్యక్రమానికి డా, బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా జె. ఎ. సి . మాధవరపువెంకటేశ్వర్లు రావు ముఖ్య అతిదు లు గా హాజరయ్యి నూతనంగా ఎన్నికైన కార్యవర్గము ను అభినందించారు ఈ కార్యక్రమం లో రామచంద్రపురం తాలూకా యూనిట్ కార్యదర్శి శ్రీ ఎన్. శ్రీనివాసరావు కోశాధికారి ఎమ్. విశ్వేశ్వరరావు ఉపాధ్యక్షులు డాక్టర్. ఎస్. ప్రవీణ్ ఏ. శ్రీనివాస్ శ్రీ రాజా జాయింట్ సెక్రటరీ లు వెంకట్రావు అశోక్, కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గన్నారు

## ఆంధ్రప్రదేశ్..రాష్ట్ర.రజక సమ్మేళనా ప్రత్యేక సమావేశం

మార్కాపురం మార్చి 3 (శ్రీ చక్ర)మార్కాపురం విజయవాడ లోప్రత్యేక సమావేశం రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న సాయితేజ ఫంక్షన్ హాలు, శంకర్మఠందగ్గర ,హనుమాన్ పేట" లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సమ్మేళనము అనే ప్రత్యేక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 28 జిల్లాలకు సంబంధించిన రజక నాయకులు, రజక వివిధ డిపార్ట్మెంట్స్ కి సంబంధించినప్రభుత్వఉద్యోగులు / ప్రైవేటు ఉద్యోగులు , రజక కమ్యూనిటీకి చెందినవారు , మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులను , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వనీ దృష్టికి తీసుకొనివెళ్లి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఆవిధంగా ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటామని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఉ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు శ్రీ దేవలూటి శంకర్ " ఒక ప్రకటనలో తెలియజేశారుఆయన తోపాటు రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ గౌరవ సలహాదారు లు పొనుగుపాటి శ్రీనివాసరావు , మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా సలహాదారులు ముత్తుకూరు చిరంజీవి కూడా ఉన్నారు..ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిజిపి పూర్ణచంద్రరావు కూడా హాజరుకానున్నారు

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభించినమాజీ ఎమ్మెల్యే జంకే

మార్కాపురం మార్చి 3 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజానికానికి మద్రాసు వారి శంకర్ నేత్ర వైద్యశాల వారి నేతృత్వం లో గాయం వెలుగొండారెడ్డి . మూల లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యేజంకి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మనము ఎక్కడికో వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోవడం కంటే మన గ్రామానికి వచ్చినప్పుడు కంటి పరీక్షలు చేయించుకొని తగు సూచనలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఇయర్ గొల్లపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎలక్షన్ బాబు సబ్ కలెక్టర్ పులి శ్రీనివాసులు డీఎస్పీ యు నాగరాజు పలువురు నాయకులు పాల్గొన్నారు

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి. దర్యాప్తు చేస్తున్న పోలీసులు



మార్కాపురం మార్చి 3( శ్రీ చక్ర) మార్కాపురం తర్లుపాడు మంగళవారం నాడు అనుమాస్పద స్థితిలోగుర్తుతెలియనిఓయువకుడు మృతదేహం తర్లుపాడు మండలం లోని తుమ్మలచెరువు నుండి చెన్నారెడ్డి పల్లి రహదారిలో మంగళవారం లభ్యమైంది.సమీప పొలాల్లోని కొందరు రైతులు విగతజీవిగా దుస్తులు లేకుండా గాయాలతో పడి ఉన్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇది హత్యా?.. లేక ఆత్మహత్యా? అన్న కోణంలో విచారణ చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఎవరైనా మృతదేహాన్ని గుర్తించిన ఎడల తర్లుపాడు ఎస్సై బి. బ్రహ్మనాయుడు సెల్. నెం.9121102176 కి తెలియజేయాలని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చె క్కును అందజేసిన ఎమ్మెల్యే



కందులమార్కాపురం మార్చి 3 ( శ్రీ చక్ర)మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి వారి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు మోదల శ్రీదేవి కి 42450/- అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో 16వ వార్డు తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు ధనంకుల హరిబాబు యాదవ్ మాట్లాడుతూ.సామాన్య మరియు మధ్యతరగతి.కుటుంబాలకు సీఎం రిలీఫ్ఫండ్ఎంతగానోఉపయోగపడుతుందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా హరిబాబు అన్నారుఈ కార్యక్రమంలో,ఉపాధ్యక్షులు పంటా చిన్న సుబ్బారావు ప్రధాన కార్యదర్శిపొన్నతోటశ్రీనివాసచార్యులు కోమెరా ఏడుకొండలు బూత్.కన్వీనర్పంటావెంకటసుబ్బయ్య పాల్గొన్నారు

# అంగన్వాడీ కార్యకర్త ల మానవ హారం మరియు ధర్నా



మార్కాపురం మార్చి 3 (శ్రీ చక్ర)మార్కాపురం కోర్టు సెంటర్ వద్ద అంగన్వాడీ కార్యకర్తలు మానవహారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో తమ జీతాలు, సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ధర్నా చేస్తున్న.అంగన్వాడీలను. తెల్లవారు జామున అరెస్టు చేసి, వారు ఎక్కడ ఉన్నారో కుటుంబ సభ్యులకుకూడాతెలియజేయక పోవడం.అన్యాయమని.మండిపడ్డారు. గతంలో తాము ధర్నాలు చేసినప్పుడు తమ వద్దకు వచ్చి హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మహిళలకు అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం ఈరోజు మహిళలపైనే కఠిన చర్యలు తీసుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వెంటనే చర్చలకు పిలిచి తమ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో అమరావతిని ముట్టడిస్తామని హెచ్చరించారు.



# పాట్రియాట్ మిస్సైల్ వర్సెస్ షాహిద్ డ్రోన్..

## క్షీణిస్తున్న ఆయుధ భాండాగారం !




న్యూఢిల్లీ: ఇరాన్ సంక్షోభం) మొదలయ్యి నేటికి నాలుగవ రోజే. కానీ అనూహ్య రీతిలో ఆయుధ సంపత్తి క్షీణిస్తున్నట్లు తెలుస్తోంది. పెద్దగా ఎవరి మద్దతు లేకుండానే ఇరాన్ తన డ్రోన్లతో విరుచుకుపడుతున్నది. అమెరికా-ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా ఇరాన్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేసినా.. ఈ యుద్ధం ఇప్పట్లో ఆగే రీతిలో లేనట్లు కనిపిస్తున్నది. శనివారం జరిగిన దాడికి ప్రతీకారంగా ఇరాన్ తన వద్ద ఉన్న డ్రోన్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. దాదాపు అన్ని గల్ఫ్ దేశాలపై తమ డ్రోన్లను వదలింది. అమెరికా మిత్ర దేశాల వద్ద ఉన్న పాట్రియాట్ మిస్సైళ్లు ఆ డ్రోన్లను ఎదుర్కొనే పనిలో పడ్డాయి. అయితే ఏకధాటిగా ఆయుధాలు వాడడం వల్ల .. ఎవరు ముందుగా తమ ఆయుధ సంపత్తిని కోల్పోతారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాని ఆధారంగానే యుద్ధ ఫలితాన్ని అంచనా వేసే అవకాశాలు ఉన్నాయని డిఫెన్స్ నిపుణులు అంటున్నారు.ఇరాన్ తన షాహిద్-136 డ్రోన్లను వాడుతున్నది. క్రూయిజ్ క్షిపణుల తరహాలో ఈ డ్రోన్లు టార్గెట్ వద్దకు వెళ్లి ధ్వంసం చేస్తాయి. ఈ డ్రోన్ల వల్లే పశ్చిమాసియా దేశాల్లో కొంత అలజడి నెలకొన్నది. అన్ని అమెరికా బేస్‌లు, ఇంధన కారాగారాలు, నివాస స్థలాలపై ఆ డ్రోన్లతో ఇరాన్ అటాక్ చేసింది. కానీ అమెరికా, ఇజ్రాయల్ దళాలు తమ దాడి కోసం క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్లు, ప్రిసిషన్ గైడెడ్ బాంబులను వినియోగించింది.వాస్తవానికి అమెరికా తయారీకి చెందిన పాట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణులు చాలా వరకు ఇరాన్ షాహిద్ డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోగలిగాయి. సుమారు 90 శాతం వరకు పాట్రియేట్ క్షిపణులు ఇరాన్ డ్రోన్లను చిత్తు చేసినట్లు యూఏఈ చెప్పింది. అయితే 4 మిలియన్ల డాలర్లు ఖర్చే అయ్యే పాట్రియేట్ మిస్సైల్‌తో .. దాదాపు 20 వేల డాలర్లకు తయారయ్యే డ్రోన్‌ను కూల్చడం ఓ పెద్ద సమస్యగా మారింది. చాలా తక్కువ ఖర్చుతో తయారైన షాహిద్ డ్రోన్లు పెద్ద పెద్ద యుద్ధాల్లో పెను సవాల్‌గా మారినట్లు డిఫెన్స్ నిపుణులు భావిస్తున్నారు.ప్రస్తుతం పోరాటం సాగుతున్న తీరు గమనిస్తే, అమెరికా.. ఇరాన్ త్వరలోనే తమ ఆయుధ నిల్వల్ని కోల్పోయే అవకాశం ఉన్నది. అయితే చివరి వరకు ఎవరి వద్ద ఆయుధ సంపద ఉంటుందో వారికే ఎక్కువ అడ్వాంటేజ్ జరిగే అవకాశం ఉన్నట్లు రక్షణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ అమెరికా ఆయుధాలు క్షీణిస్తే, అప్పుడు గల్ఫ్ దేశాలు అగ్రరాజ్యంపై వత్తిడి తెస్తే, ఆ క్షణంలో ఇరాన్‌కు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్లు కొందరు నిపుణులు అంటున్నారు.ప్రస్తుతం ఖతార్ వద్ద ఉన్న పాట్రియాట్ ఇంటర్‌సెప్టార్ క్షిపణుల స్టాక్స్ వేగంగా కరిగిపోతున్నాయి. ఈ సంక్షోభానికి ముగింపు పలకాలని దోహా అగ్రరాజ్యాన్ని ఇప్పటికే కోరుతున్నది. గత ఏడాది ఇజ్రాయల్‌తో యుద్ధం జరిగిన తర్వాత ఇరాన్ సుమారు రెండు వేల బాలిస్టిక్ క్షిపణులను పోగు చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఇక షాహిద్ డ్రోన్లు అంతకు మించిన సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ డ్రోన్లను రష్యా ఉత్పత్తి చేస్తున్నది. ప్రతి రోజు కొన్ని వందల సంఖ్యలో ఆ డ్రోన్ల ఉత్పత్తి జరుగుతున్నట్లు డిఫెన్స్ నిపుణులు బెకా వేసర్ తెలిపారు.తాజా ఫైట్‌లో ఇప్పటి వరకు టెహ్రాన్ సుమారు 1200 ప్రొజెక్టైల్స్‌ను ఫైర్ చేసినట్లు అంచనా వేస్తున్నారు. దీంట్లో ఎక్కువ శాతం షాహిద్ డ్రోన్లు ఉన్నాయి. ఈ ఎత్తుగడ ద్వారా ప్రమాదకరమైన బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ తన అమ్ములపొదిలో దాచుకుంటున్నట్లు అనుమానిస్తున్నారు. వాటిని చివరి దశలో వినియోగించే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.అయితే ట్రంప్ చెప్పినట్లు రాబోయే నాలుగు వారాలకు కావాల్సిన ఆయుధాలను అమెరికా సమీకరించుకున్నట్లు తెలుస్తోంది. ఇదేమీ ఇరాక్ యుద్ధం కాదు అని, ఇది అంతం లేనిది కాదు అని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ పేర్కొన్న విషయం తెలిసిందే. అమెరికా దళాలు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థకు చెందిన పాట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను వాడుతున్నాయి. పీఏసీ-3 మిస్సైల్స్‌ను పాట్రియాట్ ఫైర్ చేస్తుంది. ఈ క్షిపణుల ఉత్పత్తిని పెంచే ఆలోచనలో పెంటగాన్ ఉన్నట్లు తెలుస్తోంది. లాక్‌హీడ్ ప్రకారం గత ఏడాది కేవలం 600 పీఏసీ-3 క్షిపణులను మాత్రమే కొత్తగా నిర్మించారు. గత శనివారం నుంచి పశ్చిమాసియా దాడుల్లో ఎక్కువ శాతం ఇంటర్‌సెప్టార్ క్షిపణులను వినియోగించినట్లు తెలుస్తోంది.లాక్‌హీడ్ కంపెనీకి చెందిన థాడ్ అనే అడ్వాన్స్‌డ్ మిస్సైల్ సిస్టమ్‌ను సౌదీ అరేబియా, యూఈఏ ప్రస్తుతం వాడుతున్నాయి. అయితే ఈ క్షిపణు ఖరీదు కూడా ఎక్కువే. థాడ్‌లో వాడే క్షిపణి ఖర్చు సుమారు 12 మిలియన్ల డాలర్లు ఉంటుంది. ఇక్కడ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ను కూల్చేందుకు ఎక్కువ ఖర్చు ఉన్న క్షిపణి వాడాల్సి వస్తున్నది. ఇజ్రాయల్ డిఫెన్స్ కంపెనీ రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్ తయారు చేసిన ఐరన్ బీమ్ లేజర్ వ్యవస్థను ఐడీఎఫ్ ఇంకా ఈ వార్‌లో వాడలేదు. ఒకవేళ ఇరాన్ దాడులు ఇలాగే కొనసాగితే, అప్పుడు పీఏసీ-3 క్షిపణుల స్టాక్ వేగంగా పడిపోయే ప్రమాదం ఉన్నది. ఎవరు ఎన్ని ఆయుధాలు సమకూర్చుకోగలిగితే, వార్ అన్ని రోజులు కొనసాగే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు..

## ముగ్గురు భారత నావికులు మృతి

ఇరాన్ కు.. ఇజ్రాయెల్ అమెరికా బలగాలకు మధ్య భీకర యుద్ధం జరుగుతోంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు ఇరాన్‌పై విరుచుకుపడుతుండటంతో.. ఇరాన్ కూడా ప్రతిదాడులు చేస్తోంది. ఈ క్రమంలో ఒమన్ తీరం లోని వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు చేసింది. ఈ దాడుల్లో భారతదేశానికి చెందిన ముగ్గురు నావికులు మృతి చెందినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ వెల్లడించింది.ఒమన్ తీర ప్రాంతాల్లో ఉన్న పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ తెలిపింది. ఈ నేపథ్యంలో షిప్ ఆపరేటర్లకు అడ్వయిజరీ జారీచేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్ హార్ముజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను గమనిస్తున్నామని పేర్కొన్నది. ఆయా ప్రాంతాల్లో క్షిపణి, డ్రోన్ దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించామని తెలిపింది.షిప్ ఆపరేటర్ల భద్రతను కచ్చితంగా దృష్టిలో ఉంచుకోవాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. తాజా నివేదికల ప్రకారమైతే భారత జెండా ఉన్న నౌకలను నిలిపివేసినట్లు ఎలాంటి సమాచారం రాలేదని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రక్షించిన సిబ్బందిని స్వదేశానికి తీసుకొచ్చేందుకు ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.పర్షియన్ గల్ఫ్ సమీపంలో చిక్కుకొన్న భారతీయ



నావికులకు తక్షణ సాయం అందించడానికి, వారిని భారత్‌కు తరలించడానికి ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యుద్ధంవల్ల ప్రభావితులైన భారత నావికులతో ఈ బృందంలోని అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతారన్నారు. నావికుల కుటుంబాలు, షిప్పింగ్ కంపెనీలు, ట్రేడ్ యూనియన్‌లు, విదేశాలలో ఉన్న భారతీయ మిషన్‌లు, సంబంధిత పోర్ట్ అధికారులతోనూ ఈ బృందం సమన్వయం చేసుకుంటుందని చెప్పారు.

# జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటన దారుణం : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ : జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటన దారుణమని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ చూడని విధంగా మార్చురీ గదిలో మృతదేహాన్నికుక్క పీక్కుతినడం వైద్య అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.ఆసుపత్రిలో అడుగడుగునా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు.జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ,వంద పడకల ఆసుపత్రిని,నూతనంగా నిర్మించిన మార్చురీ బిల్డింగును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చురీ గదిలో ఫ్రీజర్లు లేవని, మృతదేహాలను స్ట్రెచర్ పై కాకుండా నేలపై పెట్టడం దురదృష్టకరమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను పట్టించుకోవడం లేదని వెల్లడించారు. కనీస సౌకర్యాలు కల్పించక హాస్పిటళు దీనావస్థకు చేరుకుంటున్నాయని వివరించారు. వసతులు లేవు. మందులు లేవని దుయ్యబట్టారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పిటళ్లను అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని, కొత్త హాస్పిటల్స్ నిర్మించాం.పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించామని వెల్లడించారు. పాత రోజులు తెస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ నిజం చేసిందన్నారు.కొత్త హాస్పిటల్‌లో 2024 జూన్



లోనే మార్చురీ బిల్డింగ్ కంప్లీట్ అయినా వాడుకోలేదని పేర్కొన్నారు.మార్చురీని ఎందుకు మార్చలేదని, పాత దాంట్లో ఫ్రీజర్,స్ట్రెచర్ ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాలన గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని, జడ్చర్లలో స్థలాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం సొంత జిల్లా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇన్‌ఛార్జ్ గా ఉన్న జిల్లాలో ఇంతటి దుస్థితి నెలకొనడం సిగ్గుచేటని ఆరోపించారు. ప్రజలు సమస్యను వివరిస్తే వారిపైనే ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు.

# ఇరాన్‌లో 4.3 తీవ్రతతో భూకంపం.. అణు కేంద్రాలపై భయాందోళనలు

టెహ్రాన్ : ఇరాన్‌లో ఇవాళ భూకంపంసంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 4.3 తీవ్రతగా నమోదు అయ్యింది. దక్షిణ ఇరాన్‌లోని ఫార్స్ ప్రావిన్సులో ఉన్న ఖోంజ్ వద్ద భూకంప కేంద్రం ఉన్నది. భూమికి సుమారు 10 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు నమోదు అయినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. స్థానిక కాలమానం 10.24 నిమిషాలకు భూకంపం వచ్చినట్లు తెలుస్తోంది. గీరశ్ అనే పట్టణానికి 55 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నది. 4.3 తీవ్రత భూకంపాన్ని స్వల్ప స్థాయి నుంచి మధ్యస్థాయి ప్రకంపనగా భావిస్తారు. భూకంప కేంద్రానికి సమీపంలో ఉన్న వారు షేక్ అయి ఉంటారు. కానీ బిల్డింగ్‌లకు ఎటువంటి ప్రమాదం జరిగి ఉండదని భావిస్తున్నారు. సునామీ వార్నింగ్ ఇవ్వలేదు. దక్షిణ ఇరాన్ భూకంపాలు వచ్చే జోన్‌లోనే ఉన్నది.మరోవైపు ఇజ్రాయెల్-అమెరికా వైమానిక దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. నటాంజ్‌లోని అండర్‌గ్రౌండ్ యురేనియం శుద్ధీకరణ ప్లాంట్‌పై అమెరికా దళాలు దాడి చేసినట్లు స్పష్టం అయ్యింది. కొలరాడోకు చెందిన వాంటర్ కంపెనీ రిలీజ్ చేసిన శాటిలైట్ చిత్రాల ద్వారా ఈ విషయం తెలిసింది. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం ఉదయం లోపే నటాంజ్ అణు కేంద్రంలో మార్పులు సంభవించినట్లు గుర్తించారు. అయితే ఆ మార్పులకు చెందిన స్పష్టమైన సంకేతాలు శాటిలైట్ చిత్రాల్లో కనిపిస్తున్నట్లు అణు నిపుణుడు డేవిడ్ ఆల్‌బ్రైట్ పేర్కొన్నారు.అయితే ఆ అణు కేంద్రంపై అమెరికానా లేక ఇజ్రాయిల్ దాడి చేసిందా అన్న విషయాన్ని చెప్పలేకపోయారు.వాంటర్ రిలీజ్ చేసిన పిక్స్ ప్రకారం.. నటాంజ్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌లో కొన్ని బిల్డింగ్‌లు ధ్వంసం అయ్యాయి. మార్చి 1, మార్చి 2వ తేదీల్లో తీసిన చిత్రాలను వాంటర్ రిలీజ్ చేసింది. మార్చి 2వ తేదీన తీసిన చిత్రాల్లో కొన్ని బిల్డింగ్‌లు ధ్వంసమైనట్లు గుర్తించారు. గత ఏడాది జూన్‌లో కూడా ఇజ్రాయిల్ దళాలు నటాంజ్ కేంద్రంపై దాడి చేసిన విషయం తెలిసిందే. అయితే గత ఆదివారం కూడా మళ్లీ ఆ కేంద్రంపైనే అమెరికా, ఇజ్రాయెల్ కలిసి దాడి చేసినట్లు ఇరాన్ ఆరోపించింది. ఐక్యరాజ్యసమితికి చెందిన అటామిక్ ఎనర్జీ సంస్థకు ఈ అంశం గురించి ఇరాన్ అటామిక్ ఎనర్జీ చీఫ్ ఇస్లామి లేఖ రాశారు



# ఇజ్రాయెల్ దాడుల్లో పీఐజే కమాండర్ హతం

ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం మరింత తీవ్రమైంది. ఇరాన్‌కు మద్దతుగా లెబనాన్ ( లోని పలు మిలిటెంట్ గ్రూపులు ఇజ్రాయెల్‌పై దాడులకు పాల్పడటంతో.. ఇజ్రాయెల్ వారిపై ప్రతిదాడులు చేస్తోంది. తాజాగా లెబనాన్ రాజధాని బీరుట్ పై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ ? పీఐజే ఖఎఏ) కమాండర్ అబూ హమ్జా రామి మృతి చెందాడు.అబూ హమ్జాను మట్టుబెట్టిన విషయాన్ని ఇజ్రాయెల్ సైన్యం అధికారికంగా వెల్లడించింది. బీరుట్ దక్షిణ శివారు ప్రాంతంలోని హెజ్బొల్లా అనుబంధ అల్-మనార్ ప్రధాన కార్యాలయమే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఇజ్రాయెల్ రక్షణ దళాలు హెచ్చరికలు జారీచేసిన కొద్దిసేపటికే ఈ దాడి జరిగింది. దాడిలో అబూ హమ్జా హతమయ్యాడు. అబూ హమ్జా ఇజ్రాయెల్ బలగాలపై, పౌరులపై అనేక దాడులు చేయించాడని ఇజ్రాయెల్ ఆరోపించింది. అందుకు ప్రతీకారంగానే



అతడిపై దాడి చేశామని తెలిపింది.ఇక బీరుట్‌లోనే జరిగిన మరో దాడిలో హజ్బొల్లా సంస్థకు చెందిన కీలక నేత హతమయ్యాడు. హెజ్బొల్లా ఇంటెలిజెన్స్ హెడ్‌క్వార్టర్స్ అధిపతి హుస్సేన్ మాక్లెడ్ ఇజ్రాయెల్ దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. లెబనాన్ నుంచి మిలిటెంట్ గ్రూపులు తమ దేశంపై చేస్తున్న దాడులకు ప్రతిగానే తాము ఈ దాడులు జరిపామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.

# సబ్బులు చర్మాన్ని తెల్లగా మారుస్తాయా? నిజాలు తెలుసుకోండి!



ప్రతి ఒక్కరూ అందంగా, కాంతివంతంగా కనిపించాలని కోరుకుంటారు. మార్కెట్లో లభించే అనేక రకాల సౌందర్య ఉత్పత్తులు ఈ కోరికను మరింత పెంచుతున్నాయి. ముఖ్యంగా చర్మాన్ని తెల్లగా మార్చేస్తామని చెప్పే సబ్బుల గురించి చాలా మందిలో ఆసక్తి ఉంటుంది. నిజంగానే ఈ సబ్బులు చర్మాన్ని తెల్లగా మారుస్తాయా? వాటిలో ఉండే పదార్థాలేంటి? వీటి వాడకం వల్ల ఏమైనా దుష్ప్రభావాలు ఉంటాయా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు తెలుసుకుందాం! చాలా మంది నమ్మేదానికి విరుద్ధంగా, సాధారణ సబ్బులు చర్మాన్ని శాశ్వతంగా తెల్లగా మార్చలేవు. సబ్బులు ప్రధానంగా చర్మంలో పేరుకున్న మురికి, జిడ్డు, ఇతర మలినాలను తొలగించడానికి పనిచేస్తాయి. కొన్ని ప్రత్యేకమైన సబ్బులలో చర్మాన్ని కాంతివంతంగా లేదా తాజాగా కనిపించేలా చేసే పదార్థాలు ఉండవచ్చు, కానీ అవి చర్మపు సహజ రంగును మార్చలేవు. మార్కెట్లో లభించే కొన్ని సబ్బులు "వైట్నింగ్ సోప్స్" లేదా "స్కిన్ లైట్నింగ్ సోప్స్" అనే పేర్లతో విక్రయించబడుతుంటాయి. వీటిలో చర్మాన్ని కాంతివంతం చేసే కొన్ని రసాయన పదార్థాలు ఉండవచ్చు. వీటిలో హైడ్రోక్వినోన్ ఒకటి. ఇది చర్మపు రంగును ఉత్పత్తి చేసే మెలనిన్ అనే వర్ణద్రవ్యం ఉత్పత్తిని తగ్గించే ఒక శక్తివంతమైన రసాయనం. అయితే, ఇది చర్మానికి హాని కలిగించే అవకాశం ఉంది మరియు అనేక దేశాలలో దీని వాడకంపై పరిమితులు ఉన్నాయి లేదా నిషేధించబడింది. కోజిక్ యాసిడ్అయితే, ఇది కొంతమందిలో చర్మపు చికాకు మరియు అలెర్జీలకు కారణం కావచ్చు. నియాసినమైడ్ ఇది చర్మాన్ని కాంతివంతం చేయడంలో, మచ్చలను తగ్గించడంలో, చర్మపు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది సాధారణంగా సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. ఇది చర్మాన్ని కాంతివంతం చేయడానికి మరియు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. అంతే కాకుండా గ్లైకోలిక్ యాసిడ్ కూడా మరొకటి ఉంది. ఇది ఒక ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్ ఇది చర్మం పై పొరను తొలగించి, కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, తద్వారా చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది ఈ సబ్బుల వల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటి? "వైట్నింగ్" లేదా "స్కిన్ లైట్నింగ్" సబ్బుల్లో ఉపయోగించే కొన్ని రసాయనాలు చర్మానికి హాని కలిగించవచ్చు. ముఖ్యంగా హైడ్రోక్వినోన్ వంటి పదార్థాలు దీర్ఘకాలికంగా వాడితే చర్మంపై శాశ్వత మచ్చలు, చర్మం పలుచబడటం, సూర్యరశ్మికి మరింత సున్నితంగా మారడం వంటి సమస్యలకు దారితీయవచ్చు. కోజిక్ యాసిడ్ కూడా కొంతమందిలో చర్మపు చికాకు మరియు అలెర్జీలకు కారణం కావచ్చు. చర్మాన్ని కాంతివంతంగా ఉంచుకోవడం ఎలా? చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచుకోవడానికి అనేక సురక్షితమైన మార్గాలు ఉన్నాయి. సూర్యుని అతినీలలోహిత కిరణాలు చర్మానికి హాని కలిగిస్తాయి. మెలనిన్ ఉత్పత్తిని పెంచుతాయి. కాబట్టి, ప్రతిరోజూ ాఖఈ కలిగిన సన్‌స్క్రీన్ ఉపయోగించడం చాలా ముఖ్యం. పండ్లు, కూరగాయలు మరియు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. నీరు చర్మాన్ని తేమగా ఉంచుతుంది మరియు కాంతివంతంగా కనిపించేలా చేస్తుంది. చర్మంలో పేరుకున్న మురికి మరియు మలినాలను తొలగించడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. మీ చర్మ రకానికి తగిన మాయిశ్చరైజర్ మరియు ఇతర చర్మ సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. పసుపు, చందనం వంటి సహజమైన పదార్థాలను ఉపయోగించడం వల్ల చర్మానికి కాంతి లభిస్తుంది.

# ఎముకల పుష్టి ఈ ఆహారాలతో... నిర్లక్ష్యం చెయ్యొద్దు!

ప్రతి మనిషి శరీరంలోను ఎముకలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. మన ఎముకలు దృఢంగా ఉంటేనే మనం దృఢంగా కనిపిస్తాం. వయసు పెరుగుతున్న కొద్ది ఎముకలు బలహీనపడతాయి. శరీరంలో కాల్షియం లెవెల్స్ తగ్గడంతో ఎముకలు పట్టుత్వాన్ని కోల్పోతాయి. ఎప్పుడు దృఢమైన ఎముకలు ఉండాలంటే కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇక ఎముకలు దృఢంగా ఉండాలంటే ఏం చేయాలి? ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఎముకలు ధృడంగా ఉండాలంటే ఇలా చెయ్యండి ఎముకలు దృఢంగా ఉండడం కోసం మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. మన జీవనశైలి అలవాట్లు మార్చుకోవాలి. ఆరోగ్యకరమైన ఎముకలు ఉండాలంటే ఆకుకూరలు కూరగాయలు తినడం మాత్రమే కాకుండా పాలు తాగడం మంచిది. పాలల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పాలల్లో దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి కాబట్టి ఇవి మన ఎముకలను దృఢంగా ఉంచడానికి సహాయపడతాయి. ఎముకల బలం కోసం ఇవి తినండి ఎముకలు దృఢంగా ఉండాలంటే మన ఆహారంలో నువ్వులను కూడా ఒక భాగంగా చేసుకోవడం మంచిది. నువ్వులలో పాలకంటే అదనంగా 13% ఎక్కువ క్యాల్షియం ఉంటుంది. 100 గ్రాముల నువ్వులలో 1450 గ్రాముల కాల్షియం ఉంటుంది. అటువంటి నువ్వులను ప్రతిరోజు ఒక గుప్పెడు తింటే మన శరీరానికి కావలసిన క్యాల్షియం లభిస్తుంది. ఇది మన ఎముకలను దృఢంగా ఉంచుతుంది. ఎముకల బలానికి ప్రోటీన్ ఎముకలు దృఢంగా ఉండాలంటే మనకు కావాల్సినంత ప్రోటీన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. దాదాపు 50% ఎముక ప్రోటీన్ తోనే తయారవుతుంది. చాలామంది తక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల కూడా క్యాల్షియం సమస్య వస్తుంది. ఎముకలు బలంగా ఉండడానికి తగినంత ప్రోటీన్ తీసుకుంటే మంచిది. అలాగే ఉడకబెట్టిన గుడ్లు మన ఆహారంలో భాగంగా ఉండేలాగా చూసుకోవాలి. ఉడకబెట్టిన కోడి గుడ్లు కూడా ఎముకల బలానికి బాగా దోహదం చేస్తాయి. ఎముకల ఆరోగ్యానికి డ్రై ఫ్రూట్స్ అంతేకాదు ఎముకలు బలంగా ఉండాలంటే డ్రై ఫ్రూట్స్ ని కూడా మనం ఆహారంలో భాగంగా చేసుకోవాలి. జీడిపప్పు, బాదం పప్పు, వాల్నట్ వంటి వాటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఎముకలు దృఢంగా ఉంటాయి. కనుక మనం దృఢంగా ఉండాలంటే మన ఎముకలు పుష్టిగా ఉండాలి. ఎముకలు పుష్టిగా ఉండాలంటే తీసుకునే ఆహారంలోనూ పైన పేర్కొన్న వాటిని తీసుకుంటే మంచిది.



# బెల్లం తింటే కిడ్నీలు పాడవుతాయా? నిజం ఎంత?



బెల్లం.. మన భారతీయ వంటకాల్లో తరతరాలుగా వాడుతున్న ఒక సహజమైన తీపి పదార్థం. పంచదారకు ప్రత్యామ్నాయంగా దీన్ని చాలామంది ఇష్టపడతారు. ఆరోగ్యానికి కూడా మంచిదని నమ్ముతారు. కానీ, ఈ మధ్యకాలంలో బెల్లం తింటే కిడ్నీలు పాడవుతాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో చాలా మందిలో బెల్లంపై భయం మొదలైంది. అసలు ఈ ప్రచారంలో నిజం ఎంత? బెల్లం నిజంగానే కిడ్నీలకు హాని చేస్తుందా? లేదా ఇది కేవలం అపోహ మాత్రమేనా? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే, బెల్లం గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. బెల్లం సహజమైన తీపి పదార్థం.. బెల్లం చెరకు రసం లేదా తాటి రసం నుండి తయారుచేసే ఒక సంప్రదాయ తీపి పదార్థం. దీన్ని శుద్ధి చేయకుండా తయారుచేస్తారు కాబట్టి, ఇందులో ఖనిజాలు, విటమిన్లు వంటి పోషకాలు ఉంటాయి. బెల్లంలో ఐరన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలతో పాటు కొన్ని విటమిన్లు కూడా ఉంటాయి. అందుకే దీన్ని పంచదార కంటే ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా భావిస్తారు. బెల్లం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు.. బెల్లం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయ పడుతుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. భోజనం తర్వాత కొంచెం బెల్లం తింటే ఆహారం బాగా జీర్ణమవు తుంది. బెల్లంలో గ్లూకోజ్, సుక్రోజ్ వంటి సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి. అలసటగా ఉన్నప్పుడు కొంచెం బెల్లం తింటే వెంటనే శక్తి వస్తుంది. బెల్లంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి కణాలను రక్షిస్తాయి. దీనిలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ఇది చాలా ఉపయోగకరమైనది. బెల్లం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మూత్రపిండాలపై బెల్లం ప్రభావం.. అపోహలు– వాస్తవాలు బెల్లం తినడం వల్ల కిడ్నీలు పాడవుతాయా? చాలామందిలో ఉన్న భయం ఇదే. కానీ, నిజం ఏమిటంటే, బెల్లం నేరుగా కిడ్నీలను పాడుచేయదు. కానీ, కొన్ని సందర్భాల్లో, కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే సమస్యలు వచ్చే అవకాశం ఉంది. బెల్లం మితంగా తీసుకుంటే కిడ్నీలకు హాని చేయదు. వాస్తవానికి, బెల్లం కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. కానీ, అతిగా తీసుకుంటే మాత్రం సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ నివారణలు మీకోసమే!" కిడ్నీలకు ప్రమాదకరమైనది బెల్లం కాదు, అధిక చక్కెర తీసుకోవడం. బెల్లంలో చక్కెర ఉంటుంది. కాబట్టి, దీన్ని అతిగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. డయాబెటిస్ ఉన్నవారిలో ఇది మరింత ప్రమాదకరంగా మారవచ్చు. డయాబెటిస్ అనేది కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణం. అధిక రక్తంలో చక్కెర స్థాయిలు కిడ్నీలపై ఒత్తిడిని పెంచుతాయి, క్రమంగా కిడ్నీలు దెబ్బతినే అవకాశం ఉంది. ఏదైనా సరే, మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. బెల్లం కూడా అంతే. రోజుకు ఒక మోతాదులో బెల్లం తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు రావు. కానీ, రోజుకు చాలా ఎక్కువ మోతాదులో బెల్లం తీసుకుంటే మాత్రం, రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి కిడ్నీలపై ప్రభావం చూపవచ్చు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి కిడ్నీ సమస్యలు ఉన్నవారు బెల్లం తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కిడ్నీలు సరిగా పనిచేయనప్పుడు, శరీరంలోని వ్యర్థ పదార్థాలను బయటకు పంపడం కష్టమవుతుంది. బెల్లంలో పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారిలో పొటాషియం స్థాయిలు పెరిగితే ప్రమాదకరంగా మారవచ్చు. కాబట్టి, కిడ్నీ సమస్యలు ఉన్నవారు బెల్లం తీసుకునే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. బెల్లం తీసుకోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు బెల్లం ఆరోగ్యకరమైన ఆహారమే అయినప్పటికీ, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. రోజుకు ఎంత బెల్లం తీసుకోవాలనే దానిపై శ్రద్ధ పెట్టండి. అతిగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. రోజుకు 1-2 టేబుల్ స్పూన్ల బెల్లం తీసుకోవడం సాధారణంగా సురక్షితం. కానీ, మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి మోతాదు మారవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు బెల్లం తీసుకునే ముందు డాక్టర్‌ను తప్పకుండా సంప్రదించాలి. బెల్లం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది కాబట్టి, మోతాదు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు బెల్లం తీసుకోవాలనుకుంటే, ముందుగా డాక్టర్‌ను సంప్రదించి వారి సలహా మేరకు తీసుకోవడం మంచిది." ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయమా? పంచదారతో పోలిస్తే బెల్లం ఖచ్చితంగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. బెల్లంలో పోషకాలు ఉంటాయి, పంచదారలో కేవలం క్యాలరీలు మాత్రమే ఉంటాయి. కానీ, బెల్లం కూడా చక్కెర పదార్థమే అని గుర్తుంచుకోవాలి. దీన్ని అతిగా తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తప్పవు. మితంగా తీసుకుంటే బెల్లం ఆరోగ్యానికి మంచిదే. మార్కెట్‌లో వివిధ రకాల బెల్లం లభిస్తుంది. నాణ్యమైన, స్వచ్ఛమైన బెల్లాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. రసాయనాలు కలపని, సహజ పద్ధతిలో తయారుచేసిన బెల్లం ఆరోగ్యానికి మంచిది.

# కళ్ళవాపు సమస్యతో ఇబ్బంది పడుతున్నారా? అయితే ఈ నివారణలు మీకోసమే!

కళ్ళ చుట్టూ వాపు.. ఇది ఒక రకమైన కంటి సమస్య. ఈ సమస్యతో చాలా మంది తెగ బాధపడుతూ ఉంటారు. కళ్ళ చుట్టూ వాపు కొంతమందికి ఎక్కువగా ఉదయం నిద్ర లేచిన వెంటనే కనిపిస్తుంది. విపరీతంగా ఏడ్చిన వారికి కూడా కళ్ళ చుట్టూ వాపు రావటం మనం చాలా సందర్భాలలో గమనిస్తూ ఉంటాం. అయితే చాలామందికి ఈ కళ్ళ చుట్టూ వాపు కొద్దిసేపటి తరువాత తగ్గిపోతే మరి కొంతమందికి ఎక్కువసేపు కళ్ళ చుట్టూ వాపు సమస్య ఉంటుంది. కళ్ళ చుట్టూ వాపు.. ఇదొక కారణం ఇక అలాంటివారు కళ్ళవాపు తగ్గాలంటే ఎలాంటి చిట్కాలను పాటించాలో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. కళ్ళ చుట్టూ వాపు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ముఖ్యంగా మంచి నిద్ర పోవాలి. కచ్చితంగా ఏడు నుంచి ఎనిమిది గంటలు నిద్ర పోవాల్సిన అవసరం ఉంది. అసలే నిద్ర తక్కువ పోకూడదు. వీటితో కళ్ళవాపు తగ్గుతుంది టీ బ్యాగ్ ను కొద్దిగా నీటితో తడిపి దానిని ఫ్రిజ్లో పెట్టి అది గడ్డ కట్టిన తర్వాత కంటి కింద పది నిమిషాలు సాధారణ ఉష్ణోగ్రత వచ్చేవరకు ఈ టీ బ్యాగ్ ఐస్ క్యూబ్ ను ఉంచితే ఈ ఐస్ క్యూబ్ తో కూడా కళ్ళ వాపు సమస్య తగ్గుతుంది. కాఫీ క్యూబ్స్ తో కళ్ళ చుట్టూ మసాజ్ చేయడం వల్ల కూడా కళ్ళ వాపు తగ్గుతుంది. వీటిని వాడి చూడండి... కళ్ళవాపుకు చెక్ దీనికి చేయవలసింది నీటిని వేడి చేసి ఒక చెంచా కాఫీ పొడిని దానిలో వేసి మరిగించి ఆ నీరు చల్లారిన తర్వాత ఐస్ ట్రేలో పోసి భద్రపరుచుకుంటే ఉదయాన్నే నిద్ర లేచిన వెంటనే ఆ క్యూబ్స్ తో కళ్ళ చుట్టూ నిదానంగా మసాజ్ చేస్తే కళ్ళ వాపు తగ్గుతుంది.ఒక కీర దోసకాయ ముక్కను కానీ బంగాళాదుంపని గాని కట్ చేసి కళ్ళ పైన కాసేపు పెట్టుకుంటే వాపు సమస్య తగ్గుతుంది. ఉప్పు తగ్గించండి చాలామంది ఆహారంలో ఎక్కువ ఉప్పు తీసుకుంటూ ఉంటారు. ఉప్పు ఆహారంలో ఎక్కువ తీసుకుంటే కూడా కళ్ళ వాపులు వస్తాయి. అందుకే ఆహారంలో ఉప్పు తక్కువ తీసుకోవాలి. దూదిని చల్లని పాలల్లో ముంచి కళ్ళ చుట్టూ రాసుకుంటూ ఒక పది పదిహేను నిమిషాలు చేస్తే కళ్ళ వాపు సమస్య తగ్గుతుంది. కళ్ళ వాపు ఉంటే ఈ విషయాల్లో జాగ్రత్త అంతేకాదు కళ్ళల్లో ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే కళ్ళల్లో లెన్సులు పెట్టుకోకూడదు. ఇక కొంతమంది లిక్విడ్ ఐలైనర్ ఉపయోగిస్తూ ఉంటారు. ఈ లిక్విడ్ ఐలైనర్ వలన కూడా కళ్ళ వాపు సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి లిక్విడ్ ఐలైనర్ కు బదులుగా పెన్సిల్ ఐ లైనర్ ఉపయోగిస్తే కళ్ళ వాపు సమస్య తగ్గుతుంది.






# టీ20 డబ్ల్యూసీలో ఇప్పటికీ భారత్ ఫేవరెట్ కాదు: పాక్ మాజీ పేసర్

స్పోర్ట్స్ డెస్క్: టీ20 ప్రపంచకప్‌లో అద్భుత విజయాలతో భారత్ సెమీస్‌కు చేరింది. మరోవైపు పాకిస్థాన్ జట్టు సూపర్–8 నుంచే ఇంటిదారి పట్టింది. తమ జట్టు ఘోర పరాజయాన్ని జీర్ణించుకోలేక పోతున్న పాక్ మాజీ క్రికెటర్లు ఇప్పుడు టీమిండియాపై పరోక్షంగా అక్కసును వెళ్లగక్కుతున్నారు.




భారత్ సెమీస్ కూడా చేరదంటూ ఇటీవలే పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ ఆమిర్ జోస్యం చెప్పి.. నవ్వులపాలపైన సంగతి తెలిసిందే. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన సూపర్–8 మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను ఓడించి భారత్ సెమీ ఫైనల్‌కి చేరడంతో ఆమిర్‌పై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రంగా ట్రోల్ చేశారు. అయితే బుద్ధి మారని ఆమిర్.. మరోసారి భారత్ పై విషం చిమ్మాడు. పాకిస్థాన్‌కు చెందిన ఓ టీవీ ఛానెల్‌లో ఆమిర్ మాట్లాడుతూ..'క్రికెట్ విషయంలో నా విశ్లేషణ ప్రకారం భారత జట్టు మంచి క్రికెట్ ఆడటం లేదు. వారి ఫీల్డింగ్‌ను పరిశీలిస్తే ఆ విషయం స్పష్టంగా కనిపిస్తుంది. వారు కనీసం 3 నుంచి 4 క్యాచ్‌లు వదిలివేశారు. అలానే టీమిండియా ప్లేయర్లు మైదానంలో తడబడ్డారు' అని ఆమిర్ అన్నాడు.'అలానే టీమిండియా(ువజీఎ ఎనిటతిజీ) బౌలర్లలో బుమ్రా మినహా ప్రతి బౌలర్ ధారాళంగా పరుగులు ఇచ్చారు. ఆల్ రౌండర్ పాండ్యా పెద్ద జట్లపై ఎప్పుడూ రాణించలేదని నేను మీకు చెప్పాను. వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అదే జరిగింది. అతను తన 4 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చాడు. సెమీఫైనల్లో ఉన్న సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లు స్పిన్నర్లపై బాగా ఆడతాయి. టీమిండియా ఒక్క బౌలర్ పైనే ఆధారపడి ఆడుతోంది. ఇప్పటికీ టోర్నమెంట్‌లో హాట్ ఫేవరెట్ కాదని నేను నమ్ముతున్నాను' అని ఆమిర్ ఎద్దేవా చేశాడు.భారత జట్టు మార్చి 5న ముంబైలో ఇంగ్లండ్(ఇనిణశ్రీజీనిట)తో సెమీఫైనల్ ఆడనుంది. ఆ మ్యాచ్‌లో భారత్ ప్రదర్శన ఎలా ఉంటుందో.. ఆమిర్ చేసిన విమర్శల్లో నిజం ఎంతుందో తేలిపోతుంది. ఒకవైపు పాక్ ప్లేయర్లకు పీసీబీ భారీ జరిమానాలు విధిస్తుంటే.. మరోవైపు ఆమిర్ వంటి వాళ్లు భారత్‌పై ఇలాంటి కామెంట్స్ చేయడం ఇప్పుడు క్రీడా వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది.

# భారత్‌లో చిక్కుకున్న వెస్టిండీస్, జింబాంబ్వే క్రికెట్ జట్లు



స్పోర్ట్స్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్–8లో భారత్ చేతిలో వెస్టిండీస్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ పరాజయంతో విండీస్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ క్రమంలో స్వదేశానికి బయల్దేరాల్సి ఉంది. అయితే అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం కారణంగా వారి ప్రయాణం మరింత ఆలస్యం కానుంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న కారణంగా అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో ఆటగాళ్ల ప్రయాణ భద్రత కోసం తాము ఐసీసీ (ఎఅఅ), సంబంధిత ప్రభుత్వ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని వెస్టిండీస్ క్రికెట్ బోర్డ్ ప్రకటించింది'గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రయాణ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. దీంతో అనేక అంతర్జాతీయ విమాన మార్గాలు ప్రభావితమయ్యాయి. భద్రత కారణాల దృష్ట్యా విమాన సంస్థలు ముందుగా షెడ్యూలు చేసిన సర్వీసులను రద్దు చేశాయి. స్వదేశానికి ఆలస్యంగా చేరుకున్న.. ఆటగాళ్ల భద్రతే తమకు ముఖ్యం' అని వెస్టిండీస్ క్రికెట్ బోర్డ్ ఓ ప్రకటనలో తెలిపింది. అలానే జింబాంబ్వే క్రికెట్ బోర్డుకుకూడా ఓ ప్రకటన విడుదల చేసింది.' మా క్రికెట్ జట్టు దుబాయ్ ద్వారా స్వదేశానికి తిరిగి రావాల్సిఉంది. కానీ పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతల కారణంగా మా జట్టు ఆటగాళ్ల ప్రయాణ ప్రణాళికలు ప్రభావితమయ్యాయి' అని తెలిపింది.ప్రస్తుతం.. జింబాంబ్వే క్రికెట్ జట్టు ఢిల్లీలో ఉన్నట్లు సమాచారం. వెస్టిండీస్, జింబాంబ్వే జట్లు పశ్చిమాసియా ప్రాంతమైన దుబాయ్ మీదుగా తమ దేశాలకు చేరుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఇరాన్ ప్రతిదాడి వల్ల దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయ్యాయి. టీ20 ప్రపంచ కప్ 2026లో తమ చివరి మ్యాచ్ జింబాంబ్వే.. సౌతాఫ్రికా చేతిలో ఓడిన సంగతి తెలిసిందే.

# కోహ్లీ ఎప్పటికీ ఆర్సీబీని వీడడు: మో బోబాట్

ఐపీఎల్ 2026 సందడి మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. గత సీజన్‌లో 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తొలి సారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ నేపథ్యంలో టోర్నీ ఆరంభం నాటి నుంచి నేటి వరకు జట్టును వీడకుండా ఉన్న టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గురించి ఆర్సీబీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బోబాట్ స్పందించాడు. ఆర్సీబీ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు.'విరాట్ కోహ్లీ కచ్చితంగా ఆర్సీబీకి ఐకానిక్ హీరోగా ఉంటాడు. అతడు మరో జట్టుకు వెళతాడని నేను అనుకోవడం లేదు. అది ట్రాక్ రికార్డ్ అత్యద్భుతం. 18 సంవత్సరాలుగా ఒకే జట్టులో ఉన్నాడు. ఐపీఎల్‌లో దాదాపు 9,000 పరుగులకు చేరువలో ఉన్నాడు. సగటున విరాట్ సీజన్‌కు 500 రన్స్ చేస్తున్నాడు. అతడొక అద్భుతం. ఐపీఎల్ 2025లో విజయం సాధించినందుకు ఆనందంగా ఉంది. అయితే ఐపీఎల్ 2026లో మాత్రం మేం డిఫెండింగ్ ఛాంపియన్స్ కాదు. మేం ఏమీ డిఫెండ్ చేసుకోవడం లేదు. మేము ప్రస్తుత ఛాంపియన్స్. డిఫెండింగ్ చేసుకునే మైండ్ సెట్ మాకొద్దు. మాకు ఎటాకింగ్ అంటేనే ఇష్టం. బ్యాక్ టూ బ్యాక్ విజయాల కోసం చూస్తున్నాం' అని మో బోబాట్ వెల్లడించాడు.



# సురక్షితంగా.. ఇంటికి వచ్చేశా: పీవీ సింధు

బెంగుళూరు: ఒలింపిక్ పతక విజేత, భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు.. సురక్షితంగా తన ఇంటికి చేరుకున్నది. గల్ఫ్ ప్రాంతంలో ఎయిర్‌స్పేస్‌ను మూసివేయడంతో.. దుబాయ్ విమానాశ్రయంలో సింధు చిక్కుకున్న విషయం తెలిసిందే. బర్మింగ్‌హామ్‌లో జరగనున్న ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సింధు.. ఇరాన్ దాడుల నేపథ్యంలో దుబాయ్‌లో చిక్కుకుపోయింది. అయితే బెంగుళూరులోని తన ఇంటికి సురక్షితంగా చేరుకున్నట్లు సింధు ఇవాళ తన ఎక్స్ అకౌంట్‌లో వెల్లడించింది.గత కొన్ని రోజులు ఉత్కంఠంగా, అయోమయంగా సాగినట్లు ఆమె చెప్పింది. స్వంత ఇంటికి చేరుకోవడం సంతోషకరంగా ఉన్నట్లు పేర్కొన్నది. దుబాయ్ అధికారులు, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, ఇమ్మిగ్రేషన్ అధికారులకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. కష్ట సమయాల్లో చాలా కేర్ తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నది. ఇక రెస్ట్ తీసుకుని మళ్లీ ఉత్తేజాన్ని పొంది, తదుపరి అడుగులు వేయాల్సి ఉందని సింధు తన ట్వీట్‌లో తెలిపింది.



# ఆకిబ్ నబీ ఎంపిక విషయంలో సెలెక్టర్లదే తుది నిర్ణయం: బీసీసీఐ




రంజీ ట్రోఫీలో జమ్ముకశ్మీర్ తరఫున ప్రాతినిధ్యం వహించిన ఆకిబ్ నబీ తన అద్భుత ప్రదర్శనలతో ఔరా అనిపించాడు. తొలి సారి జమ్ము రంజీ ట్రోఫీని గెలవడంలో నబీ కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడిని వెంటనే జాతీయ జట్టులోకి తీసుకోవాలంటూ విపరీతంగా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నబీ గురించి ఓ కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా నబీ ఎంపిక విషయంపై స్పందించాడు.'నబీ అద్భుతంగా ఆడాడు. జమ్ము కశ్మీర్ జట్టు విజయం సాధించేందుకు అతడిదే కీలక పాత్ర. తన సంచలన ప్రదర్శనతో అందరి దృష్టి నబీపై పడింది. జాతీయ జట్టుకు తీసుకోవాలంటూ డిమాండ్లు వచ్చాయి. రంజీ ట్రోఫీలో జరిగిన ప్రతి మ్యాచ్‌కు సెలెక్టర్లు హాజరయ్యారు. ప్రతిభావంతులను గమనించారు. నబీ ఎంపిక విషయంలో జాతీయ సెలెక్టర్లదే తుది నిర్ణయం. మారుమూల పట్టణాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రికెటర్లకు అవకాశాలు దక్కుతున్నాయంటే బీసీసీఐ ఏర్పాటు చేసిన వ్యవస్థ ఫలితమే. అయితే నబీని ఈ స్థాయికి తీసుకొచ్చింది మాత్రం జమ్ముకశ్మీర్ సెలెక్టర్లే.. బీసీసీఐ కాదు. కానీ దేశీయ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తే జాతీయ సెలెక్టర్లు తప్పకుండా గమనిస్తారు' అని సైకియా వెల్లడించాడు.ఈ సీజన్ రంజీ ట్రోఫీలో నబీ సంచలన ప్రదర్శనలు చేశాడు. 10 మ్యాచ్‌లు ఆడి 60 వికెట్లు పడగొట్టాడు. దీంతో టోర్నీలోనే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు స?ష్టించాడు. ఏడు సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ప్రతి మ్యాచ్‌లోనూ తన చెలరేగి ఆడి.. జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. తాజాగా సైకియా వ్యాఖ్యలతో నబీ జాతీయ జట్టులోకి రావడం ఖాయమే అనిపిస్తుంది.

# ఇంగ్లండ్–భారత్ సెమీస్ పోరు రసవత్తరంగా ఉంటుంది: సునీల్ గావస్కర్

పొట్టి ప్రపంచ కప్ 2026లో భాగంగా ఇప్పటికే సూపర్ 8 నుంచి నాలుగు జట్లు సెమీస్‌కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికా–న్యూజిలాండ్, వాంఖడే స్టేడియం వేదికగా ఇంగ్లండ్–భారత్ జట్లు తలపడనున్నాయి. ఈ కీలక పోరుపై టీమిండియా మాజీ క్రికెటర్



సునీల్ గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా కచ్చితంగా ఫైనల్ వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.'భారత క్రికెట్‌లో ఇది కొత్త యుగం.. ఇప్పుడు ఆడేది కొత్త జట్టు. గత రికార్డులను మరిచిపోవాలి. వాంఖడేలో భారత్‌కు సెమీ ఫైనల్స్‌లో అంత గొప్ప రికార్డు లేదు. కానీ ఈ టోర్నీలో టీమిండియా చరిత్ర సృష్టిస్తుంది. సెమీస్‌లో గెలిచే సామర్థ్యం ప్రతి ఒక్క ప్లేయర్‌లోనూ కనిపిస్తుంది. మరోవైపు ఇంగ్లండ్ జట్టు కూడా చాలా బలంగా ఉంది. బ్యాటింగ్, బౌలింగ్, మిడిల్ ఆర్డర్, ఫినిషర్లు.. అన్నింటిలోనూ ఇరు జట్లు సమానంగా ఉన్నాయి. కాబట్టి ఈ సెమీస్ పోరు అత్యంత రసవత్తరంగా సాగనుంది' అని సన్నీ వెల్లడించాడు.సెమీ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో టీమిండియాకు సన్నీ కీలక సూచనలు చేశాడు. 'పవర్ ప్లేలో దూకుడుగా ఆడటం అవసరమే. కానీ ప్రతి బంతినీ బౌండరీ బాదాల్సిన అవసరం లేదు. పరిస్థితులకు అనుగుణంగా గేర్ మార్చాలి. మొదట కాస్త క్రీజులో కుదురుకొని ఆపై దూకుడు పెంచాలి. తమ బలాలను గుర్తించి ఆడాలి. ఎప్పుడూ అటాకింగ్ మోడ్‌లో ఉండాల్సిన అవసరం లేదు. ఒక్క చిన్న తప్పిదం కూడా మ్యాచ్‌ను మలుపు తిప్పేస్తుంది' అని సునీల్ గావస్కర్ పేర్కొన్నాడు.


# టీ20 ప్రపంచ కప్ 2026: సెమీస్‌కు మ్యాచ్ రెఫరీలు వీరే!

టీ20 ప్రపంచ కప్ 2026 ముగింపు దశకు చేరుకుంది. ఇప్పటికే సూపర్ 8 దశ నుంచి నాలుగు జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధించాయి. మార్చి 4, 5 తేదీల్లో సెమీస్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మార్చి 4(బుధవారం) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికా–న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. మార్చి 5(గురువారం) ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ఇంగ్లండ్–భారత్ పోటీ పడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించి మ్యాచ్ రెఫరీలు, అంపైర్లుగా ఎవరు వ్యవహరించనున్నారో తాజాగా ఐసీసీ వెల్లడించింది. జవగల్ శ్రీనాథ్, ఆండీ పైక్రాఫ్ట్‌లను మ్యాచ్‌లకు రెఫరీలుగా నియమించింది. ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా–న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనున్న తొలి సెమీ ఫైనల్ మ్యాచ్‌కు శ్రీనాథ్ రెఫరీ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, అలెక్స్ వార్ఫ్ వ్యవహరించనున్నారు నితిన్ మీనన్ థర్డ్ అంపైర్, రాడ్ టక్కర్ నాలుగో అంపైర్‌గా నియమితులయ్యారు. ముంబైలోని వాంఖడే స్డేడియం వేదికగా ఇంగ్లండ్–భారత్ మధ్య జరగనున్న రెండో సెమీ ఫైనల్‌కు పైక్రాఫ్ట్ రెఫరీగా వ్యవహరించనున్నారు. క్రిస్ గఫానీ, అల్లాహుద్దీన్ పాలేకర్ ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా విధులు నిర్వహించనున్నారు. ఆడ్రియన్ హోల్డ్‌స్టాక్ థర్డ్ అంపైర్, పాల్ రీఫెల్ ఫోర్త్ అంపైర్‌గా వ్యవహరించనున్నారు.






# రణబాలి నుంచి ఎందయ్యా సామీ సాంగ్ విడుదల




టాలీవుడ్ కొత్త జంట రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందనలకి స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇచ్చారు రణబాలి మేకర్స్. వీరిద్దరూ జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. ఈ సినిమాలో విజయ్ 'రణబాలి'గా, రష్మిక 'జయమ్మ'గా నటిస్తున్నారు. ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన వీరికి చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇస్తూ.. చిత్రంలోని రొమాంటిక్ మెలోడీ 'ఎందయ్య సామి' పాటను విడుదల చేశారు. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన ఈ పాట వినగానే ఆకట్టుకునేలా ఉంది. తెలుగులో 'ఎందయ్య సామి', తమిళంలో 'ఎదయ్యా సామి', హిందీలో 'ఓ మేరే సాజన్' అంటూ ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. పాటలో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ మునుపటి 'గీత గోవిందం' రోజులను గుర్తు చేస్తోందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (మమ్మీ ఫేమ్) కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం.



# వెంకటప్పనాయుడుగా మోహన్ బాబు

కలెక్షన్ కింగ్ డాక్టర్ మోహన్ బాబు మరోసారి వెండితెరపై తన గంభీరమైన నటనతో అలరించబోతున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగపురం' అనే క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మోహన్ బాబు పోషిస్తున్న 'వెంకటప్పయ్య నాయుడు' పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో మోహన్ బాబు లుక్ ఎంతో పవర్ ఫుల్ గా, రాజసంతో ఉట్టిపడుతోంది. గర్వం, ధైర్యం కలగలిసిన ఒక గంభీరమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది. 'మహాసముద్రం', 'మంగళవారం' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న దర్శకుడు అజయ్ భూపతి, మోహన్ బాబును ఒక సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకి పరిచయం కాబోతుండగా.. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాశా థడాని హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాతలు అశ్వినీదత్, జెమిని కిరణ్ ఈ చిత్ర నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు.




# ఇలాంటి పోస్టర్ చూసి ఎన్నాళ్లయ్యిందో..




టాలీవుడ్‌లో ఒకప్పుడు సినిమా మినిమమ్ టాక్ అందుకుంటే చాలు.. థియేటర్ల దగ్గర '50 రోజులు', '100 రోజులు' షీల్డుల హంగామా మామూలుగా ఉండేది కాదు. సక్సెస్ పోస్టర్ల మీద ఆ నంబర్లు కనిపిస్తే వచ్చే కిక్కే వేరు. కానీ మారుతున్న కాలంతో పాటు ట్రెండ్ కూడా మారిపోయింది. ఇప్పుడు సినిమా రిలీజ్ అయిన రెండు మూడు వారాల్లోనే బాక్సాఫీస్ లెక్కలు తేలిపోతున్నాయి. ఆ తర్వాత ఫ్యాన్స్ కూడా కలెక్షన్ల పోస్టర్ల కోసమే వెయిట్ చేస్తున్నారు కానీ, ఇన్ని రోజులు ఆడింది అనే ఒకప్పటి క్లాసిక్ ఫీలింగ్‌ను మిస్ అవుతున్నారు. ం ఈమధ్య కాలంలో ఇండస్ట్రీ హిట్ అనిపించుకున్న పెద్ద సినిమాలు కూడా ఏడు వారాలు ముగియకముందే ఓటీటీ బాట పడుతున్నాయి. దీంతో థియేటర్లలో సినిమా ఎక్కువ రోజులు నిలబడే పరిస్థితి కనిపించడం లేదు. అప్పట్లో ఒక మోస్తరు సినిమా కూడా తనదైన జోరుతో 75 రోజులు, 100 రోజులు పోస్టర్లను రిలీజ్ చేసేది. కానీ ఇప్పుడు మిలియన్ డాలర్ల మార్కు, వందల కోట్ల గ్రాస్ వసూళ్ల హంగామా మధ్య ఈ 'రోజుల' లెక్కలు కనుమరుగవుతున్నాయి. సరిగ్గా ఇక్కడే మెగాస్టార్ చిరంజీవి తన లేటెస్ట్ సినిమాతో ఆ పాత జ్ఞాపకాలను మళ్ళీ గుర్తు చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీస్ దగ్గర ఓ రికార్డ్‌ని అందుకుంది. ఈ సినిమా ఏకంగా 109 సెంటర్లలో 50 రోజులు పూర్తి చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. అసలు ఇలాంటి పోస్టర్ చూసి ఎంత కాలం అయ్యిందో కదా అని నెటిజన్లు కూడా సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. నేటి ఓటీటీ కాలంలో కూడా 100కు పైగా కేంద్రాల్లో 50 రోజులు ఆడటం అంటే అది మెగాస్టార్ మాస్ పవర్‌కు నిదర్శనమనే చెప్పాలి. ఈ రికార్డు కేవలం థియేటర్లకే పరిమితం కాలేదు. ఒకవైపు 'జిఇఇ5' ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతూ అక్కడ కూడా నెంబర్ వన్ ప్లేస్‌లో దూసుకుపోతోంది. సాధారణంగా ఓటీటీలోకి వచ్చిన తర్వాత థియేటర్లలో ఆక్యుపెన్సీ తగ్గిపోతుంది, కానీ ఈ సినిమా విషయంలో మాత్రం అలా జరగలేదు. అటు బుక్ మై షోలో కూడా 3.8 మిలియన్లకు పైగా టికెట్లు సేల్ అయ్యి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. నార్త్ అమెరికాలో కూడా 3.5 మిలియన్ డాలర్ల వసూలు చేసి గ్లోబల్ మార్కెట్‌లో తన సత్తా చాటుకుంది. చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ స్పెషల్ రోల్ సినిమాకు ప్లస్ అయింది. మాస్, కామెడీ ఫ్యామిలీ ఎమోషన్స్ పక్కాగా కుదరడంతో ఆడియన్స్ మళ్ళీ మళ్ళీ థియేటర్లకు వెళ్లారు. భీమ్స్ సిసిరోలియో అందించిన మ్యూజిక్, ముఖ్యంగా సాంగ్స్ అన్నీ ఇప్పటికీ ట్రెండింగ్‌లోనే ఉన్నాయి. షైన్ స్క్రీన్స్ గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్టును నిర్మించాయి. ఏదేమైనా 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా కేవలం కలెక్షన్లతోనే కాకుండా, ఎక్కువ రోజులు థియేటర్లలో నిలబడి పాత రోజులను మళ్ళీ తలపించింది.

# ప్రియాంక చోప్రా, దీపిక బాటలో అలియా భట్..

సాధారణంగా ప్రాంతీయంగా గుర్తింపు తెచ్చుకున్న సెలబ్రిటీలు దేశవ్యాప్తంగా పాపులారిటీ సొంతం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఇప్పుడు సౌత్ సెలబ్రిటీలు అటు బాలీవుడ్లో సత్తా చాటే ప్రయత్నం చేస్తుంటే.. బాలీవుడ్ నటీమణులు మాత్రం హాలీవుడ్లో సత్తా చాటాలని తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఒకప్పుడు సౌత్ ఇండస్ట్రీ ద్వారా తన కెరీర్ ను మొదలుపెట్టి.. ఆ తర్వాత బాలీవుడ్లో స్టార్ హీరోయిన్ హోదాను దక్కించుకొని.. ఇప్పుడు హాలీవుడ్లో స్టార్ సెలబ్రిటీగా చలామణి అవుతూ ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలుస్తున్నారు. అలాంటి వారిలో ప్రథమంగా ప్రియాంక చోప్రా పేరు వినిపిస్తుంది. 8 సంవత్సరాల క్రితం బాలీవుడ్ ని వదిలి హాలీవుడ్ కి వెళ్లిపోయిన ఈమె.. అక్కడ పలు రకాల చిత్రాలలో, వెబ్ సిరీస్లలో అవకాశాలు అందుకొని ఆకట్టుకుంది. ఇప్పుడు అక్కడ ఒక స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకున్న ప్రియాంక చోప్రా గ్లోబల్ ఇమేజ్ దక్కించుకోవడం వెనుక ఉన్న కష్టం గురించి అందరికీ చెప్పి ఆశ్చర్యపరిచింది. అక్కడ అంతర్జాతీయ వేదుకలలో సందడి చేయడమే కాకుండా హాలీవుడ్ చిత్రాలలో, వెబ్ సిరీస్లలో నటిస్తూ ఒక్కో చిత్రానికి 50 కోట్లకు పైగా రెమ్యూనరేషన్ తీసుకుంటూ అందరిని ఆశ్చర్యపరుస్తోంది. అలాంటి ప్రియాంక చోప్రా ప్రస్తుతం తెలుగులో రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా నటిస్తున్న వారణాసి సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది.. దీపికా పదుకొనే కూడా హాలీవుడ్ లో సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ దూసుకుపోతోంది. ఇప్పటికే అటు అంతర్జాతీయ

# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' ట్రైలర్.. ఎలా ఉందంటే?




టాలీవుడ్ లో ఫ్యామిలీ ఎంటర్టైనర్లకు మళ్ళీ క్రేజ్ పెరుగుతున్న వేళ.. ఎంటర్టైన్మెంట్ తో పాటు క్రైమ్ కామెడీ ఎలిమెంట్స్ తో వస్తున్న తాజా చిత్రం సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని. మార్చి 6వ తేదీన థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న ఆ సినిమాపై ఇప్పటికే ఆడియన్స్ లో పాజిటివ్ బజ్ ఉంది. హీరోగా నటిస్తూ.. నిర్మాతగా సీనియర్ యాక్టర్ శివాజీ వ్యవహరిస్తుండగా, చాలా కాలం తర్వాత ఆయన సరసన లయ కనిపించడం ఆసక్తి రేకెత్తిస్తోంది. ంటలవతీబితిబవఎవనిబి విడుదల బాధ్యతలను ప్రముఖ నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి తీసుకోవడం విశేషం. ప్రముఖ ఓటీటీ ఈటీవీ విన్ ఒరిజినల్ గా రూపొందుతున్న ఆ సినిమా ట్రైలర్ రీసెంట్ గా రిలీజ్ అవ్వగా.. అందరినీ ఆకట్టుకుంటోంది. దర్శకుడు సుధీర్ శ్రీరామ్ కథను సరదాగా, వేగంగా నడిపిస్తూ కామెడీతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ను యాడ్ చేసినట్లు క్లియర్ గా తెలుస్తోంది. తాజాగా విడుదలైన ట్రైలర్ ఫస్ట్ ఫ్రేమ్ నుంచే నవ్వులు పూయిస్తుంది. రోహన్ మీమ్ స్టైల్ సీన్ తో మొదలయ్యే గ్లింప్స్.. ఓ సాధారణ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ లైఫ్ చుట్టూ తిరుగుతుంది. భార్యాభర్తల మధ్య జరిగే సరదా తగాదాలు, చిన్న చిన్న గొడవలతో కథ మొదలవుతుంది. అయితే లయ తన భర్త శివాజీని లంచం తీసుకోవాలని ఒత్తిడి చేయడం కథను ఒక్కసారిగా కొత్త మలుపు తిప్పుతుంది. అక్కడి నుంచి శివాజీ, లయ జర్నీ మొదలై పోలీసులు, గూండాల బెడద, అనుకోని సంఘటనలతో కథ ముందుకు సాగుతుంది. నార్మల్ సిచువేషన్ ఎలా గందరగోళంగా మారుతుందో దర్శకుడు కామెడీతో చూపించిన విధానం ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా భార్య, కొడుకు వల్ల శివాజీ చిక్కుల్లో పడటం, దాని వల్ల వచ్చే ఇబ్బందులు ట్రైలర్ కు హైలైట్ గా నిలిచాయి. లయ పాత్ర సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తోంది. క్రేజీగా డిజైన్ చేసిన ఆమె రోల్ లో ఎనర్జీ, అల్లరి, ఇంట్రెస్టింగ్ ట్విస్టులు కనిపిస్తున్నాయి. శివాజీ- లయ జంట మధ్య కెమిస్ట్రీ పాత రోజుల్ని గుర్తు చేస్తూ, ప్రేక్షకులకు వింటేజ్ ఫీలింగ్ ను ఇస్తోంది. కామెడీ పరంగా సినిమా స్ట్రాంగ్ గా కనిపిస్తోంది. ప్రముఖ నటుడు అలీ, కామెడీ స్టార్ ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తమ టైమింగ్ తో నవ్వులు పంచేలా ఉన్నారు. వీరి సన్నివేశాలు ట్రైలర్ కు ఎక్స్ట్రా జోష్ తెచ్చాయి. ఎనర్జిటిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, క్లీన్ అండ్ క్లియర్ ఎడిటింగ్, స్పీడ్ నేరేషన్ ట్రైలర్ ను మరింత ఎంగేజింగ్ గా మార్చాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**